VISALAANDHRA Phone No. 75301 ★★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

70519

సంపుటి 27 సంచిక 37 | విజయవాడ 9—6—1977 గురువారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	మండ్రద్వారా	రోడ్డుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే పత్రికను.

స్వయం ఉపాధి పథకం క్రింద రాష్ట్రంలో 10 వేల పరిశ్రమలు

వరంగల్, జూన్ 8

స్వయం ఉపాధి పథకం క్రింద రాష్ట్రంలో దాదాపు 10 వేల పరిశ్రమ యూనిట్లను నెలకొల్పడం జరిగిందని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ వై. నారాయణస్వామి చెప్పారు. గత శనివారం యిక్కడి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో రు. 1.55 లక్షల రుణాలను పంపిణీ చేస్తూ, రు. 15 కోట్ల పెట్టుబడితో విద్యావంతులైన నిరుద్యోగులు ప్రారంభించిన ఈ పరిశ్రమలు 40 వేల మందికి ఉపాధి సౌకర్యం కల్పించాయని ఆయన పేర్కొన్నారు.

నర్సాపురం వద్ద సెప్టెంబరులో నూనె త్రవ్వకాలు ప్రారంభం

ముమ్మరంగా జరుగుతున్న సన్నాహక ఏర్పాట్లు ; రిగ్గు తరలింపు

[ఐ. పి. ఎ.]

న్యూఢిల్లీ జూన్ 8

ఆంధ్రప్రదేశ్‌లోని నర్సాపురం వద్ద ఈ సంవత్సరం సెప్టెంబరు నెలలో నూనె ఖనిజవాయువుల కమీషన్ నూనె అన్వేషణకు త్రవ్వకాలను చేపట్టనుంది.

ఈ ప్రాజెక్టులో మొదటి బావిని 5000 మీటర్ల లోతువరకు త్రవ్వుతారు. డ్రిల్లింగ్ సన్నాహక కార్యక్రమం ఖరారు చేసి పట్టడం జరిగింది జూలైలో గా త్రవ్వకాలు జరిగేలోగ ఏర్పాట్లు అన్నీ పూర్తి అవుతాయి.

మొదటి బావి త్రవ్వకం పరిశీలనం పరిశీలించిన అనంతరం తరువాత కార్యక్రమాన్ని నిర్ధారిస్తారు.

భారత హెవీ ఎలక్ట్రికల్స్ తయారు చేసిన కొత్త రిగ్గు సహాయంతో నూనె ఖనిజ వాయువుల కమీషన్ ఈ త్రవ్వకాలు జరుపుతుంది. ఈ రిగ్గును ఇటీవలనే కమిషన్‌కు అందజేయడం జరిగింది, దానిని యిప్పుడు త్రవ్వకాలు జరిగే ప్రదేశానికి తరలిస్తున్నారు.

హైడ్రో కార్బన్లు ఇటీవలే అవకాశాల సర్వేలో వెల్లడయ్యాయి. ఆ చోటనే త్రవ్వకాలు జరుపుతున్నారు.

నూనె త్రవ్వకానికి విదేశీ కంపెనీలు

ఇండోనేషియాలో

జకార్తా, జూన్ 8

ఇండోనేషియాలోని పెర్టమినా నూనె గనుల్లో నూనె త్రవ్వకానికి ఇండోనేషియా నూనె కార్పొరేషన్‌తో 50 శాతం పెట్టుబడి భాగస్వామ్య ఉత్పత్తి పాటా కాంట్రాక్టుపై అమెరికా కంపెనీలు ఎదురు విదేశీ నూనె కంపెనీలు దరఖాస్తు పెట్టాయి.

ఇరియన్ జయా నూనెగనుల త్రవ్వకానికి శక్తిగలదైన కంపెనీకే కాంట్రాక్టు యిస్తామని ఇండోనేషియా పెర్టమినా డైరెక్టర్ ఇయాట్ హర్యానో చెప్పారు.

దక్షిణ సుమిత్రాలో పెర్టమినా కనుగొనిన అతిశక్తమైన నూనె గనులు తూర్పు కలిమాంటన్‌లో నిగనులు నార్లింటేవి సంయుక్తంగా త్రవ్వకం నిమిత్తం యివ్వడానికి సంసిద్ధత తెలిపారు.

సమాన భాగాలపై పెట్టుబడులు పెట్టడానికి కాంట్రాక్టులో అవకాశం కల్పించడం జరిగింది. తన పెట్టుబడులను రాబట్టుకోవడానికి వీలుగా పెర్టమినా మొత్తం ఉత్పత్తిలో 50 శాతం తీసుకుంటుంది.

విశాలాంధ్ర రజతోత్సవాలను జయప్రదం చేయండి !

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 8

జూన్ 22 వ తేదీన జరిగే విశాలాంధ్ర దినపత్రిక రజతోత్సవాలను అన్ని పార్టీ కమిటీలు జయప్రదం చేయవలసిందిగా ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటలో ఇలా తెలియజేశారు.

1977 జూన్ 22 వ తేదీకి విశాలాంధ్ర దినపత్రిక ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తవుతుంది. ఈ 25 ఏళ్ళ కాలంలో ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని విశాలాంధ్ర పత్రిక తన లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేసింది. ఈ సందర్భంలో విశాలాంధ్ర రజతోత్సవాలను ఘనంగా జరిపి గత 25 సంవత్సరాలుగా వివిధ రంగాలలో తెలుగు జాతి అభ్యున్నతికి, శ్రామిక ప్రజల హక్కుల కోసం విశాలాంధ్ర దినపత్రిక గావించిన కృషిని ప్రజలందరికీ తెలియజేయవలసిన అవసరం ఉంది.

జూన్ 19 20,21 తేదీలలో వివిధ జిల్లా కేంద్రాలలో, ప్రధాన పట్టణాలలో విశాలాంధ్ర రజతోత్సవ సభలను జరపాలి. ఈ సభలకు ఆయా ప్రాంతాలలోని సోదర పార్టీకేయులు, విశాలాంధ్ర అభిమానులను, రచయితలను ఆహ్వానించాలి. ఈ మూడు రోజులలో ఏదో ఒక రోజున విశాలాంధ్ర పాఠకుల సమావేశాలను జరిపి వివిధ తరగతుల ప్రజలను ఆహ్వానించి పత్రిక భవిష్యదభివృద్ధికి వారి సూచనలు ఆహ్వానించాలి.

అదే విధంగా ఈ తేదీలలో విశాలాంధ్ర దినపత్రికను రజతోత్సవ ప్రత్యేక సంచికను ప్రజలలోకి విరివిగా తీసుకొనిపోవడానికి ప్రతి పార్టీ సభ్యుడు, పార్టీ కమిటీ కృషి చేయాలి.

రజతోత్సవ సభలు జరిపే సందర్భంలో వైజ్ఞానిక ప్రదర్శనలు వీలైన చోట్ల ఏర్పాటు చేయాలి.

జూన్ 22 వ తేదీన విశాలాంధ్ర కార్యాలయంలో జరుగు రాష్ట్ర స్థాయి ఉత్సవాలలో పాల్గొనడానికి ముందుగా అనగా 19 20 21 తేదీలలో ఈ కార్యక్రమాలను ఆయా జిల్లా కేంద్రాలు లేక పట్టణాలలో పూర్తి చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

దోమలను చంపబోతే పుట్టుకొస్తున్న నల్లులు

న్యూఢిల్లి జూన్ 8

మలేరియా నిరోధక కార్యక్రమాలను నల్లులు దెబ్బ తీస్తున్నాయి.

డి డి టి వల్లడంవల నల్లులు పెరుగుతాయన్న భయంతో డి డి టి ప్రయోగాన్ని గృహస్థులు నిలారిస్తున్నారని భారత వైద్య పరిశోధక సంస్థ (ఐ సి ఎం.ఆర్) నెలవారీ బులెటన్ తెలిపింది

1976 లో దేశంలో 70 లక్షల మలేరియా కేసులు నమోదైనట్లు తెలిపింది. మలేరియా నివారణ చర్యలు తీసుకోవడం వల్ల మలేరియా వ్యాధి తగ్గుతుందని సమస్య మరింత తీవ్రం అయింది ప్రమాదకరమైన ఈ క్రిమిని పేషాయి, త్రిపుర, మిజోరాం, మణిపూర్ నాగాలాండ్ అరుణాచల్‌ప్రదేశ్‌లలో కనిపెట్టారు. ఇది బారీఎత్తున దేశంపై పడుతుందన్న భయంతో విదేశాలనుండి తెప్పించిన మందులతో అనేక పరిశోధనలను ఐ సి ఎం. ఆర్. ప్రారంభించింది.

అమెరికాలో రూపొందించిన కొత్త మలేరియా నిరోధకమందు "పిరిమిథామిన్" నిరుపయోగమని చేసుకోవాలని ఈ సంస్థ భావిస్తోంది

మరో రెండు రకాల మందులు కూడా తెప్పించి, మలేరియా లాటిన్ అమెరికాల నుండి దిగుమతి చేసుకోవాలని కోరుతూ వాటిపై ప్రయోగాలు చేయాలని ఐ. సి ఐ ఆర్ భావిస్తోంది.

శ్రీమతి శతపథికి పార్టీతోడ్పాటు

అమెకు వ్యతిరేకంగా మోహరించిన దుష్ట శక్తులపై చంద్రశేఖర్ విమర్శ

బొంబాయి జూన్ 8

ఒరిస్సాలోని డెంకనాల్ జనతాపక్ష విధాన సభ్యురాలు శ్రీమతి నందినీ శతపథి విడుదలయిన్ని కాంక్షిస్తూ జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ నేడు అమెకు మద్దతు ప్రకటించారు.

ఒక సమావేశంలో కలకత్తా నేడుతూ ఇక్కడ జరిగిన సందర్భంగా పై విధంగా పేర్కొన్నారు డెంకనాల్ సంస్థానానికి తనకు వీలు పడలేదని ఆయన అందులో తెలిపారు.

"మీరు తీవ్ర పోరాటాలు ఎదుర్కొంటున్నారు. మీకు వ్యతిరేకంగా మోహరించిన శక్తులన్నీ దుష్ప్రచారం చేస్తున్నాయి మీకు నా పూర్తి తోడ్పాటు వుంటుంది మీ పేరలను నేను గుర్తించి, తమ సామూహిక తోడ్పాటును మీకు అందజేయ గలనని విశ్వసిస్తున్నాను. మీకు విజయం చేకూరాలని నేను ఆకాంక్షిస్తున్నా" నని తోడాడి చేసి తిరుగుబాటు జరిపారు.

ఆయన అందులో తెలిపారు.

శ్రీమతి శతపథి ప్రధాన ప్రత్యర్థి సర్వోదయ కార్యకర్త శ్రీమతి మాలతీ దాదరి. ఈమె రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వల కృష్ణ చౌదరి భార్యకూడా.

పెషెల్స్‌లో తిరిగి సాధారణ స్థితి

విక్టోరియా (పెషెల్స్) జూన్ 8

హిందూ మహాసముద్రంలోని ద్వీప సమూహం పెషెల్స్‌లో ఆదివారం తిరుగుబాటు తర్వాత పరిస్థితి సాధారణ స్థితికి వచ్చింది.

ఇది "60 రైఫిళ్ళ తిరుగుబాటు" అని నూతన ప్రభుత్వాధికారులన్నారు. పాయిదరాలు లేని ఈ కీలుల దేశంలో ఏకైక ఆయుధాగారంపై 200 మంది 60 రైఫిళ్ళతో దాడి చేసి తిరుగుబాటు జరిపారు.

మున్సిపల్ సమ్మెను నిషేధించిన రాష్ట్ర ప్రభుత్వ చర్యకు ఖండన :

ఎ. పి. టి యు. సి. కార్యదర్శి వర్గం ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూన్ 8

రాష్ట్రంలో మునిసిపల్ కార్మికులు చేయ తలపెట్టిన సమ్మెను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యను ఎ. పి. టి. యు. సి. కార్యదర్శివర్గం నేడు ఒక ప్రకటనలో నిశితంగా విమర్శించింది.

మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ నౌకర్ల ఉద్యోగులతో సమంగా పరిగణించే 1970 సంవత్సరపు ఉత్తర్వులను, కాసవసభలో చేసిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వానికి మున్సిపల్ కార్మికుల సమ్మెను నిరోధించే నైతిక హక్కు ఎక్కడిదని అని ఎ. పి. టి యు సి తన ప్రకటనలో ప్రశ్నించింది.

ప్రభుత్వం తమ కోర్కెలకు అనుగుణంగా వ్యవహరిస్తుందనే ఆశతో ప్రజలకు యిబ్బందులు కల్గకుండా వుండేందుకు, తమ న్యాయ సమ్మతమైన తిరస్కరించిన పిలుపు లేదు డిమాండ్ల సాధనకు సమ్మెకు పూనుకోకుండా యిప్పటి వరకు సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు ఓపికతో వేచి వున్నారు. కాని దురదృష్టకరమైన విషయమేమంటే రాత్రనక, పగలనక నగరాలను, పట్టణాలను శుభ్రంగావుంచే అన్నిరకాల దుర్భరమైన పనులను చేసే కార్మికులలో అట్టడుగున వున్న ఈ వర్గపు కార్మికులను ప్రభుత్వంఏమాత్రంపట్టించుకోలేదు సరికదా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న మినిస్టీరియల్ కార్మికుల సమ్మెను నిషేధించడం అన్యాయమని ఎ. పి. టి యు. సి. తన ప్రకటనలో ప్రశ్నించింది.

మున్సిపల్ కార్మికుల సమ్మెపై నిషేధం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జూన్ 8

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల్లో వివిధ ఆరోగ్య, యితర విభాగాలకు చెందిన ఉద్యోగుల సమ్మెలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులు నాల్గవ తరగతి ఉద్యోగులుగా పరిగణింపబడాలని జూన్ 9వ తేదీ నుండి సమ్మెకు పిలుపునిచ్చిన విషయం పాఠకులకు విదితమే. ఈ సమ్మెలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు చెందిన పబ్లిక్ హెల్త్, నాన్ పబ్లిక్ హెల్త్ కార్మికులు పాల్గొంటున్నారు.

ఇరియన్ జయా నూనెగనుల త్రవ్వకానికి శక్తిగలదైన కంపెనీకే కాంట్రాక్టు యిస్తామని ఇండోనేషియా పెర్టమినా డైరెక్టర్ ఇయాట్ హర్యానో చెప్పారు.

దక్షిణ సుమిత్రాలో పెర్టమినా కనుగొనిన అతిశక్తమైన నూనె గనులు తూర్పు కలిమాంటన్‌లో నిగనులు నార్లింటేవి సంయుక్తంగా త్రవ్వకం నిమిత్తం యివ్వడానికి సంసిద్ధత తెలిపారు

సమాన భాగాలపై పెట్టుబడులు పెట్టడానికి కాంట్రాక్టులో అవకాశం కల్పించడం జరిగింది. తన పెట్టుబడులను రాబట్టుకోవడానికి వీలుగా పెర్టమినా మొత్తం ఉత్పత్తిలో 50 శాతం తీసుకుంటుంది.

ఉగాండాలో మానవ హక్కులపై ప్రకటన

జాంబియా అధ్యక్షుని విజ్ఞప్తి

లండన్, జూన్ 8

ఉగాండాలో మానవ హక్కులపై ప్రకటన చేయాలని కామన్వెల్త్ దేశాల అధినేతలకు జాంబియా అధ్యక్షులు కెన్నెత్ కౌండా నేడు విజ్ఞప్తి చేశారు.

ఇదే అమిన్‌ను ఆయన హిట్లర్‌తో పోల్చాడు.

"మానవ హక్కులపై మన వైఖరిని తెలియజేయాలి. మానవ హక్కులకు దక్షిణాఫ్రికా ఎంత ప్రాధాన్యతవుందో ఉగాండాలో కూడా అంతే ప్రాధాన్యత యివ్వాల్సివుంది అని కమ్మన్వెల్త్ సెక్రటరీ జనరల్‌కు యిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు.

ఉగాండా దేశాన్ని మొత్తంగా కామన్వెల్త్ సభ విమర్శించకూడదు కామన్వెల్త్ చట్రంలో పాటిలేని దురంతాలకు బాధ్యుడైన ఈ ఒకే ఒక వ్యక్తిని మనం ఖండించాలని ఆయన అన్నారు.

"ఆయన విస్మరించిన వీలులేని దుష్టుడు అని చెప్పుతూ 1971లో అధ్యక్షుడైనప్పటి నుండి 1,00,000 మందిని హత్యచేశాడని అంతర్జాతీయ న్యాయమూర్తుల సంఘం ప్రకటించిన అంతనాతో ఏకీభవిస్తున్నా నన్నాడు.

ఎలిజబెత్ రాణి రజతోత్సవం

లండన్, జూన్ 8

రెండవ ఎలిజబెత్ రాణి రజతోత్సవ ప్రదర్శన నేడు బకింగ్‌హామ్ ప్యాలెస్ మండి అట్టహాసంగా జరిగింది,

ఆమె పాలన ప్రారంభమై నేటికి 25 సంవత్సరాలయింది.

ప్రదర్శనలో 50 లక్షల మంది పాల్గొన్నారని, వీరిలో సగం మంది విదేశీ టూరిస్టులని రాయిటర్ కథనం.

ప్రదర్శనలో తర్వాత వెంట వారసుడు యువరాజు చార్లెస్ గుర్రంపై వచ్చారు. 18 వ శతాబ్దపు బగ్గీలో నుండి రాణి, ఆమె కుటుంబం ప్రజలను అభివందిస్తూ చేతులు ఊపారు. ప్రదర్శన బ్రహ్మాండ్ స్క్వేర్‌కు చేరింది.

రిమాండ్‌లోవున్న డి. ఐ. జి కి బెయిల్ నిరాకరణ

రాజన్ కేసుకు సంబంధించి

కొచ్చిన్ జూన్ 8

రాజన్ కేసుకు సంబంధించి ప్రస్తుతం రిమాండ్‌లోవున్న డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ క్రైమ్స్ శ్రీ జయరాం పడిక్కల్, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ పులికొడన్ తరపున శేష హైకోర్టులో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను నిన్న కోర్టుతిరస్కరించింది.

ఇంతకు క్రితం కోడికోడ్ సెషన్స్‌జడ్జి కోర్టులో వారు దాఖలు చేసుకొన్న బెయిల్ పిటిషన్లు తిరస్కరించబడ్డాయి.

వింధికుటిల్లిడు శిక్షార్హమైన నేరాలు చేసినట్లు భావించడానికి ఆధారాలున్నాయి గనుక, వారిని విడుదలచేస్తే సాక్ష్యాలను తారుమారు చేయగలరని కోర్టు అభిప్రాయ పడింది.

పెషన్సు జడ్జి మూసిన కారణాలతో హైకోర్టు జడ్జి శ్రీ ఎన్ కె. భాస్కర్ ఎకిభవిస్తున్నట్లు బెయిల్ పిటిషన్లను తిరస్కరిస్తూ తెలియ చేశారు.

ఇళ్ళస్థలాలకై పేదల ప్రదర్శన

కొవ్వూరు, జూన్ 8

పేద వర్గాలకు రక్షణనీ ఇండ్లస్థలాలివ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇక్కడకు వచ్చిన సందర్భంగా నిన్న కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనలో 200 మంది అరుణ పతాకాలతో పాల్గొన్నారు. కొవ్వూరు కమ్యూనిస్టు పార్టీ తరపున ముఖ్యమంత్రికి పేద ప్రజల సమస్యలపై మెమోరాండం సమర్పించారు.

ఎన్. సి. ఎ. ఇ. ఆర్. లో లాకౌట్ ఎత్తివేతకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 8

నేషనల్ కౌన్సిల్ అఫ్ అప్లయిడ్ ఎకనామిక్స్ రిసర్చ్ [ఎన్. సి. ఎ. ఇ ఆర్]లో విధించిన లాకౌట్‌ను వెంటనే ఎత్తివేయాలని ఉద్యోగుల యూనియన్ డిమాండ్ చేస్తోంది.

కడపలో సమావేశం

నిన్న ఉదయం శ్రీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కడప మున్సిపల్ కార్మికుల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.

పొయంత్రం ప్రొద్దుటూరు మున్సిపల్ కార్మికుల సర్వసభ్య సమావేశంలో కూడా ఆయన మాట్లాడారు.

ఈ సమావేశంలో స్థానిక యూనియన్ అధ్యక్షులు శ్రీ బి. మద్దూరెడ్డి, కార్యదర్శి శ్రీ బి. వెంకటయ్య కూడా మాట్లాడారు.

రేపు సమ్మె జరపాలని కడప, ప్రొద్దుటూరు మున్సిపల్ కార్మికులు నిర్ణయించారు.

నర్సరావుపేటలో

ఈ రోజు ఉదయం నర్సరావు పేట మున్సిపల్ కార్మికుల సర్వసభ్య సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కార్మికుల సమ్మెపైనా, ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి పైనా శ్రీ కోటేశ్వరరావు మాట్లాడారు.

శ్రీ కోటేశ్వరరావు ఖండన

ప్రొద్దుటూరు, జూన్ 8

తమ న్యాయమైన కోర్కెల సాధనకు మున్సిపల్ కార్మికులు రేపు జరపనున్న సమ్మెవల్ల అవలంబిస్తున్న ప్రభుత్వ వైఖరిని రాష్ట్ర మున్సిపల్, పంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కోటేశ్వరరావు ఖండించారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెను నిషేధించటానికి ప్రభుత్వానికి ఎటువంటి నైతిక హక్కు లేదని ఆయన పేర్కొన్నారు.

జూన్ 20 న శాసనసభముందు గీత పనివారల ప్రదర్శన :

ప్రదేశ్ గీత పనివారల సంఘం నిర్ణయం

విజయవాడ జూన్ 6

మద్యపాన నిషేధ సమస్యపై కేంద్ర ప్రభుత్వ అనాలోచిత వైఖరికి స్వస్తి చెప్పాలని కోరుతూ జూన్ 20 న శాసనసభ ముందు ప్రదర్శన నిర్వహించాలని ఆంధ్ర ప్రదేశ్ గీతపనివారల కార్యవర్గ సమావేశం నిర్ణయించింది.

కార్యవర్గ సమావేశం మే 31, జూన్ ఒకటి తేదీల్లో శ్రీ బి ధర్మలింగం అధ్యక్షతన ఇక్కడ జరిగింది కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు విరుద్ధంగా ఆంధ్రలో ఉద్యమ ప్రారంభ తర్వగా విజయవాడ (కృష్ణాజిల్లా). తెనాలి (గుంటూరుజిల్లా) చాటుపల్లి నల్గొండజిల్లా) అంబరుపేట, హైదరాబాదు, వెలుదు, ఒంగోలులలో విజయవంతంగా జరిగిన సదస్సులను కార్యవర్గం సమీక్షించింది.

గీత వృత్తిని పరిశ్రమగా గుర్తించి గ్రామ పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా అభివృద్ధి చేయాలని కార్యవర్గం కోరింది. పేద గీత పనివారల సమస్యగా పరిగణించి జాతీయ సమస్యగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించేటట్లు చేసేందుకు నిర్విరామంగా పనిచేసి ఆందోళన కార్యక్రమాన్ని కార్యవర్గం రూపొందించింది.

గీత పనివారల సమస్యలపైనా జూన్ 15 16 తేదీల్లో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించాలని కార్యవర్గం నిర్ణయించింది.

సదస్సులు జరగని యితర జిల్లాలలో కూడా వెంటనే సదస్సులు జరపాలని కార్యక్రమం తీసుకున్నారు.

సంఘ నిర్మాణ కార్యకలాపాలకు, రాష్ట్ర సదస్సు నిర్వహణకుగాను రు. 25 వేల నిధిని వసూలు చేయాలని కార్యవర్గం పిలుపునిచ్చింది.

కార్యవర్గ సమావేశంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ గుజ్జా యల్లమందారెడ్డి, వ్యవసాయకార్మిక సంఘ నాయకులు శ్రీ వర్ణ వేణుయ్యలు పాల్గొని ప్రసంగించారు.

గుంటూరుజిల్లా సదస్సు

గుంటూరుజిల్లా గీత పనివారల సదస్సు మే 25వ తేదీన తెనాలిలో శ్రీ బి. ధర్మలింగం అధ్యక్షతన జరిగింది.

సదస్సులో శ్రీ యాకులు ఈపూరి సుబ్బారావు, తాతా నాగేంద్రరావు, కొసాని రామస్వామి కర్నూరిపుకోటయ్య స్వామి సోమలింగం, ఉయ్యూరు సుబ్బారావు, వి. రావులు, బాకా సుబ్బారావు, పరిసా వద్యవాళం, నరేంద్ర దేశ్ ప్రభృతులు పాల్గొన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ తాళ్ళూరి నరసింహారావు గీత కార్మికుల ఉద్యమాన్ని తమ ప్రసంగంలో సమీక్షించారు.

మద్యపాన నిషేధచట్టంఅమలుజరగకుండా చూడాలని, గీతవృత్తిని పరిశ్రమగా గుర్తించి అభివృద్ధి పరచాలని కోరుతూ సదస్సులో ఒక తీర్మానం ఆమోదించారు. కంట్రాక్టు పద్ధతిని రద్దుచేయాలని, గీత కార్మికుల సహకార సంఘాలపై విధించే ఆదనపు పన్ను రద్దు చేయాలని, ఆర్థిక కార్పొరేషన్ ద్వారా ధన సహాయం అందించాలని కోరారు.

సదస్సులో 1000 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా గీత పనివారల సంఘానికి శ్రీ తాళ్ళూరి నరసింహారావును అధ్యక్షులుగా, శ్రీ బాకా సుబ్బారావును ప్రధాన కార్యదర్శిగా కొంతమంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

ఉష్ణోగ్రత

విజయవాడ జూన్ 8

విజయవాడలో నేడు రికార్డు అయిన అత్యధిక పగటి ఉష్ణోగ్రత 108 5ఫారన్‌హీట్ డిగ్రీలు

విశాలాంధ్ర రజతోత్సవాల సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, విచిత్ర వేషాల పోటీలు

విజయవాడ జూన్ 7

విశాలాంధ్ర రజతోత్సవాల సందర్భంగా వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖనం, విచిత్ర వేషధారణ పోటీలు జరుగుతున్నాయి.

ఈ పోటీలలో గెలుపొందినవారికి జూన్ 22వ తేదీన జరిగే రజతోత్సవ సభలో బహుమతులు ప్రదానం చేయబడతాయి

వ్యాస రచన పోటీలు

"సామాజిక అభివృద్ధిలో ప్రచార సాధనాల పాత్ర" అనే అంశంపై జరిగే వ్యాస రచన పోటీలలో పాల్గొనేవారు తమ రచనలను జూన్ 15 వ తేదీలోగా విశాలాంధ్ర కార్యాలయానికి అందేటట్లు పంపించాలి. వ్యాసం నాలుగు అడుగుల పై జ పేజీలకు మించకుండా వుండాలి.

వక్తృత్వ పోటీలు

వక్తృత్వపోటీలు 15 సంవత్సరాలలోపు బాలబాలికలకు. 25 సంవత్సరాల లోపు యువతీ యువకులకు రెండు విభాగాలుగా జూన్ 19వ తేదీ సాయంత్రం 5 గంటలకు విశాలాంధ్ర ఆవరణలో జరుగుతాయి.

ఈపోటీలలో పాల్గొనేవారు జూన్ 15 వ తేదీ లోపల తమ పేర్లను నమోదు చేసుకోవాలి

బాల బాలికలకు వక్తృత్వ అంశం :

"కులమత నిర్మూలన-బాలబాలికల కర్తవ్యం"

యువతీ యువకుల వక్తృత్వ అంశం :

"మాతృభాషలో విద్యాబోధన"

చిత్రలేఖనం

చిత్రలేఖనంలో అసక్తిగల బాలబాలికలకు నిర్వహించే యీ పోటీలలో పాల్గొనదలచినవారు తమ పేర్లను జూన్ 15 వ తేదీలోగా నమోదు చేసుకోవాలి.

పోటీలు జూన్ 19 న జరుగుతాయి. ఇందులో పాల్గొనే వారు కుంచెలు, రంగులు మొదలైన వాటిని ఎవరికి వారే తెచ్చుకోవాలి

15 సంవత్సరాలలోపు వారి పోటీలలో పాల్గొనేందుకు అర్హులు.

విచిత్ర వేషాల పోటీలు

15 సంవత్సరాలలోపు బాల బాలికలకు విచిత్ర వేషాల పోటీలు జూన్ 19 వ తేదీ సాయంత్రం విశాలాంధ్ర ఆవరణలో జరుగుతాయి

ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు తమ పేర్లను జూన్ 15 వ తేదీలోగా నమోదు చేసుకోవాలి

ఇతర వివరాలను వి. బాబూరావు C/o విశాలాంధ్ర, విజయవాడనుండి తెలుసుకోవచ్చును.

నేడే మీ కాపీ రిజర్వుచేసుకోండి !

విశాలాంధ్ర

రజతోత్సవ ప్రత్యేక సంచిక

పీడిత ప్రజల వాణిగా, ప్రజాతంత్ర హక్కుల పోరాట యోధగా పాతికేళ్లుగా అవిరామంగా పాటుపడుతున్న "విశాలాంధ్ర" రజతోత్సవం జరుపుకుంటున్న శుభసమయాన 22—6—1977 న అర్ధ డెమ్మీ సైజులో విశేష సమాచారంతో ప్రత్యేక సంచికను వెలువరిస్తున్నాం.

తెలుగుజాతి వివిధ జీవనరంగాలలో సాధించిన అభివృద్ధి, ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు, నేడు ప్రతిఒక్కర్నీ ఆలోచింపజేస్తున్న రాజకీయ, సిద్ధాంత, రాజ్యాంగ సమస్యలపై ప్రముఖులు రచించిన వ్యాసాలు వగైరాలతో విజ్ఞానదాయక సంచికగా వెలువడనున్న దీ ప్రత్యేకసంచిక.

వెల : రు. 2 మాత్రమే. కావలసినవారు మీ స్థానిక ఏజెంటు వద్ద మీ కాపీని వెంటనే రిజర్వుచేసుకో గోరుతున్నాం. ఏజెంట్లు కూడా తమ కాపీలను వెంటనే రిజర్వు చేసుకోవలసింది.

గమనిక : విశాలాంధ్ర దినపత్రికతోపాటు ప్రత్యేక సంచిక ఇవ్వబడదు.

మేనేజరు,
విశాలాంధ్ర.

విశాలాంధ్ర

1977 జూన్ 9 గురువారం

మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోర్కెలు

ప్రజారోగ్య సంరక్షణ కార్యకలాపాల్లో పాల్గొంటూన్న మున్సిపల్ కార్మికుల పని విధానాన్ని సానుభూతితో అర్థంచేసుకొన్న వారెవరూ వారి న్యాయమైన కోర్కెల పట్ల విముఖత భావంతో వుండరు. వారి ప్రయోజనాల పరిరక్షణకు వెనుకాడరు. కాని రాష్ట్ర ప్రభుత్వానికి, మాత్రం మున్సిపల్ కార్మికుల పట్ల ఏ మాత్రం సానుభూతి వున్నట్లు కనపడటం లేదు. ఉన్నట్లయితే వారి కోర్కెలను ఏనాడో తీర్చివుండేది. ప్రతిసారీ తమ డిమాండ్ల సాధనకు కార్మికులు ప్రదర్శనలు, సమ్మెలు, తదితర ప్రత్యక్ష కార్యాచరణకు పాల్పడే అస్కారమే వుండేదికాదు. దాదాపు 'పాత' కోర్కెల పైనే ఈ రోజున రాష్ట్ర వ్యాపితంగా మున్సిపల్ కార్మికులు సమ్మె ప్రారంభిస్తున్నారు. అంతకు ముందు రాష్ట్ర వ్యాపితంగా ప్రదర్శనలు జరపడం, బ్యాడ్జీలు ధరించడం లాంటి ఆందోళనను నిర్వహించి యీనాడు సమ్మెను ప్రారంభించారు

మున్సిపల్ కార్మికుల డిమాండ్లు న్యాయసమ్మతమైనవి. నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించడం అన్న ముఖ్యమైన డిమాండ్‌తో సహా అనేకం యిందులో వున్నాయి. మున్సిపాల్టీల పరిపాలన అంతా రాష్ట్ర మున్సిపల్ డైరెక్టరేట్ ఆధ్వర్యాన నిర్వహించబడుతున్నది. ఈ సంస్థ ఉద్యోగులలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొంది, తద్వారా వచ్చే సౌకర్యాలు అనుభవిస్తున్నారు. కాని మున్సిపల్ కార్మికులకు మాత్రం యిది వర్తించడం లేదు. హైదరాబాద్, సికింద్రాబాద్ కార్పొరేషన్ తన కార్మికులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా పరిగణించి సౌకర్యాలు అందచేస్తున్నది. పైగా మున్సిపల్ కార్మికులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా పరిగణించి వారికి లభించగల అన్ని సౌకర్యాలను విస్తరింపచేయాలని, యిందువల్ల అయ్యే ఖర్చులో సగం ఆ యా మున్సిపాల్టీలు భరాయిస్తేనే యీ విధంగా అమలు జరుపబడుతుందని 1969 లోనే ప్రభుత్వం తెలిపింది. కాని మున్సిపాల్టీలు సహేమిరా అంగీకరించలేదు. ఒక ప్రక్క ఆర్థిక వనరులు పెరుగుతున్నా, ఆదాయం హెచ్చు అవుతున్నా మున్సిపాల్టీలు మాత్రం నగరాభివృద్ధి, అలంకరణలకే ప్రాధాన్యత యిస్తున్నాయికాని అతి దుర్భరజీవితం గడుపుతున్న మున్సిపల్ కార్మికులపట్ల ఏ మాత్రం శ్రద్ధ వహించడంలేదు. వారి జీవన పరిస్థితులు మెరుగుదలకు కృషి చేయడంలేదు. ప్రభుత్వ ఉద్యోగులతోసహా అనేకమంది ఉద్యోగులు పదవీ విరమణ సౌకర్యాల వంటిసౌకర్యాలు అనుభవిస్తున్నా మున్సిపల్ కార్మికుల జీతాలుమాత్రం గొర్రెకు బెత్తెడు తోకగానే వున్నాయి.

కాబట్టి వారి న్యాయమైన కోర్కెలను యిన్ని సంవత్సరాలుగా నాన్చే పద్ధతులుగాక తక్షణం పరిష్కరించాలి. వారిని నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి, తద్వారా వచ్చే సౌకర్యాలు అందచేయాలి. అలాగే దుస్తులు వగైరా సౌకర్యాలు కల్పించడంతోపాటు వారి పని పరిస్థితులలో ఆధునికమైన పద్ధతులను ప్రవేశపెట్టాలి. తమ ఆరోగ్యాన్ని, క్షేమాన్ని లెక్కచేయక తోటి మానవులకు తోడ్పడే మున్సిపల్ కార్మికుల ప్రయోజనాలపట్ల సంఘీభావం, సానుభూతి వుండే ప్రతి వారూ వారి ఆందోళనను సరిగా అర్థం చేసుకొని ప్రభుత్వ వైఖరిలో మార్పు తేవడానికి ఇతోధిక కృషి చేయడం అవసరం. సమ్మె పోరాటాన్ని నిర్వహించే సంఘాలకు మా హృదయపూర్వక తోడ్పాటును ప్రకటిస్తున్నాం.

అరాచకం సహించబోము

మార్క్సిస్టులకు కేరళ హోంమంత్రి హెచ్చరిక

తిరువనంతపురం, జూన్ 8

శాంతిని తమ చేతిలోకి తీసుకున్న వారిపై కఠిన చర్యలు అమలు చేస్తామని కేరళ హోం మంత్రి శ్రీ కె. యం. మణి నిన్న హెచ్చరించాడు.

అయితే అత్యాపదీయ ఘటనలు జరగకుండా సహనం వహించాలని పోలీసులను ఆదేశించామని ఒక పత్రికా గోష్ఠిలో అయన చెప్పాడు.

సచివాలయం కలెక్టరేట్‌లతో సహా ప్రభుత్వ కార్యాలయాల ముందు ఏకాటింగులు చేయాలన్న మార్క్సిస్టు పార్టీ చెందిన యువజన, విద్యార్థి సంస్థల పిల్లయాన్న ప్రస్తావిస్తూ శాంతి భద్రతలను భగ్నం చేయటమే వారిలక్ష్యమన్నారు

రాష్ట్రంలో పోలీసులపట్ల విరాళ వచ్చించిన్న ప్రచారం విరాధరమనీ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు వారిలాంటి విముఖత చూపలేరనీ చెప్పారు

ఎమర్జెన్సీ అత్యాచారాలపేరిట శాంతిభద్రతలను భగ్నం చేయడానికి మార్క్సిస్టులు యత్నిస్తున్నారు. విద్యార్థులు, యువకులను తమ సమీపముగావాడి పోలీసులు దోక్యం చేసుకుని కాల్పులు; లాఠీ దాడ్లీలు చేసే పరిస్థితి తెచ్చి తద్వారా దమనకాండను వ్యతిరేకిస్తున్నామంటూ శాంతి భద్రతలు భగ్నం చేయడం వారి లక్ష్యమని అన్నారు.

"పోలీసుల టెలిగ్రాం"

లాజన్ కేసులో అరెస్టయిన పోలీసు అధికార్లకు బెయిల్ ఇవ్వకపోతే ఆందోళన చేస్తామని విడిస్తూ "కేరళ పోలీసు" అ పేరిట వచ్చిన టెలిగ్రాం ఎవరో గందరగోళం సృష్టించడానికి కొట్టారని చెప్పాడు.

పోలీసులకు అలాంటి ఉద్దేశంలేదనీ టెలిగ్రాం ఎవరిద్వారన్న విషయాన్ని ప్రభుత్వం దర్యాప్తు చేస్తోందనీ అన్నాడు.

కేరళలో మార్క్సిస్టు ఎన్నికల తర్వాత మార్క్సిస్టుపార్టీ సాగించిన హత్యాకాండలో 8 మంది బలియయ్యారు. దాదాపు 8 వందల మంది గాయపడ్డారని కేరళ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సుధీరన్ నిన్న త్రిచూర్‌లో ప్రకటించాడు.

ఇక్కడ సంభవించిన ప్రధాన్యాన్ని కూలదోయడానికి వారు ఆరాటం పడ్డారని అన్నారని అన్నారు.

ఎన్నికలలో తమ ఘోర పరాజయాన్ని కప్పి పెట్టడానికి కార్యకర్తల దృష్టి మళ్ళించడానికి వారు ప్రజలపై "యుద్ధ ప్రకటన" చేశారన్నారు.

తిరుపతిలో పి. జి. బ్లాక్ నిర్మాణానికి రు. 3.97 లక్షలు

హైదరాబాద్, జూన్ 8

తిరుపతిలో బాటపేషెంట్ కమ్ - పోస్టు గ్రాడ్యుయేట్ బ్లాకు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రు. 3.97 లక్షలు మంజూరు చేసినట్లు వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి శ్రీ కొదాటిరామచంద్రయ్య నిన్న ఇక్కడ తెలిపారు.

మదిరీపట్నం హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలో కిడ్నీ బాధితుల మొదటి దశను నిర్మించడానికి రు. 99 వేలను మంజూరు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మందులు కొనుగోలుకై మొత్తం రు. 62.02 లక్షలు కేటాయించినట్లు మంత్రి తెలియజేశారు.

చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో 'బ్లడ్ బ్యాంకు' ను నెలకొల్పడానికి స్థానిక రోటరీ క్లబ్ యిచ్చిన విరాళాన్ని ప్రభుత్వం స్వీకరించి బ్యాంకు ఏర్పాటుకై అవసరమైన సిబ్బంది నియామకానికి అనుమతించినట్లు శ్రీ రామచంద్రయ్య చెప్పారు. (పి. పి.)

కేంద్ర విద్యామంత్రి నిర్వహణలో సి. యస్. ఐ. ఆర్.

న్యూఢిల్లి, జూన్ 8

జాతీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి (సి. యస్. ఐ. ఆర్.) దానికి సంబంధించిన 40 జాతీయ లేబరేటరీలు ప్రస్తుతం కేంద్ర విద్యామంత్రి డాక్టర్ పి. సి. చుందుర్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్నాయి

శ్రీ పి. యస్. హక్సర్ రాజీనామా చేసినందున సి. యస్. ఐ. ఆర్. ఉపాధ్యక్షుడుగా డాక్టర్ చుందుర్ నియమింపబడ్డారు.

ఇటీవలి సంవత్సరాలలో సి.యస్.ఐ.ఆర్ ఉపాధ్యక్ష పదవిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడే నిర్వహించారు.

సి.యస్.ఐ.ఆర్. ఏర్పడిన నాటినుండి దాని వ్యవహారాలను విద్యామంత్రి చూడడం యిది మూడవసారి.

1950 లో యిది మౌలానా ఆజాద్ నిర్వహణలో వుండేది. ఆ తర్వాత ఆరు నెలలు పాటు యం. పి. ఠాగ్లా నిర్వహించారు.

1960 లో డి పి యిది పరిశ్రమాభివృద్ధి మంత్రిత్వశాఖకు అనుసంధించాడు. ఆ తరువాత ప్రణాళికా మంత్రిత్వశాఖకు అనుసంధించారు.

సి. యస్. ఐ. ఆర్. నూతన డైరెక్టర్ జనరల్‌ను ప్రభుత్వం ఇంకా ప్రకటించాల్సి వుంది.

గౌతమీ గ్రంథాలయం స్వాధీన పరచుకోవాలి

రాజమండ్రి, జూన్ 8

పట్టణ కమ్యూనిస్టు సమితి జూన్ 4వ తేదీన శ్రీగార్లంక మృత్యంగాజు అధ్యక్షతను సమావేశమై ఈ క్రింది తీర్మానాలు చేసింది.

"వేలాది అపూర్వమైన సమూరు 60 వేల గ్రంథాలున్న గౌతమి గ్రంథాలయాన్ని ప్రభుత్వం పరిపడుకుని రీజనల్ గ్రంథాలయంగా రిసెర్చి కేంద్రంగా ఏర్పరచి గౌతమి గ్రంథాలయంలోని అపరూప గ్రంథాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతూనూ, "మున్సిపల్ కార్మికులను పెంచవలసి వల్లవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి జూన్ 9 వ తేదీ నుండి మునిసిపల్ కార్మికులు తలపెట్టిన సమ్మెను నివారించాలని ప్రభుత్వాన్ని కోరుతూనూ తీర్మానించడం జరిగింది.

తిరునల్వేలివద్ద రైలు ప్రమాదం; 9 మందికి గాయాలు

తిరునల్వేలి, జూన్ 8

తిరునల్వేలి వైపు వెళుతున్న తిరువనంతపురం ప్యాసింజర్ రైలు స్వల్పప్రమాదానికి గురై తొమ్మిదిమందికి స్వల్పగాయాలు తగిలాయి. ఈ ప్రమాదం పై దుంగనల్లూరు, వలయం కొట్టైల్ స్టేషన్లమధ్య మొన్న పాయంత్రం 7.45 గంటలకు జరిగింది.

రైలు ఇంజను తల్లకిందులు కావడంతో ఇంజను వెంటనున్న రెండు బోగీలు పట్టాలు తప్పాయని రైల్వేవర్గాలు తెలిపాయి.

గాయపడినవారిలో ఇంజను డ్రైవరు, మొదటి ఫైర్‌మన్ వున్నారు. గాయపడిన వారికి అక్కడే ప్రాథమికచికిత్స అనంతరం తిరునల్వేలి ఆసుపత్రికి పంపారు. గాయపడినవారిలో ఇద్దరు మహిళలు. ఇద్దరు పిల్లలు వున్నట్లు అసుపత్రివర్గాలు తెలిపాయి.

ఈ ప్రమాదం వలిలంగా రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తుజరుగుతోంది.

కె. బి. యన్. కాలేజి సీనియర్ లెక్చరర్ మృతి

విజయవాడ జూన్ 8

కె. బి. యన్. కళాశాల సీనియర్ లెక్చరర్, పాలిటిక్స్‌శాఖ అధిపతి శ్రీ టి. జనార్దన్ యిటీవల మరణించాడు.

అయన వయస్సు 40 సంవత్సరాలు. భార్య, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె వున్నారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

ధరల రంగంలో జనతా ప్రభుత్వ వైఫల్యం

శ్రీ వై. బి. చావన్ విమర్శ

రాంచీ, జూన్ 8

ధరల రంగంలో జనతా ప్రభుత్వం తీవ్రంగా వైఫల్యం చెందిందనీ, శాంతి భద్రతల పరిస్థితి క్షీణించేందుకు అనుమతించిందనీ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకులు శ్రీ వై. బి. చావన్ విమర్శించారు.

నిన్న యిక్కడ ఎన్నికల సభలో మాట్లాడుతూ సకాలంలో బడ్జెట్‌ను ప్రతిపాదించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందనీ ఇంతవరకు జాతీయ ఆర్థిక విధానాన్ని ప్రకటించలేక పోయిందనీ ఆయన తెలిపారు

కాంగ్రెసు ప్రభుత్వం ఇన్ని సంవత్సరాలుగా అనుసరిస్తూ వచ్చిన విధానాలను జనతా ప్రభుత్వం వెనక్కుకొట్టే ప్రమాదం వుందనీ ఆయన అన్నారు. ఇది దేశప్రయోజనాలకు, ప్రజా ప్రయోజనాలకు ప్రమాదకరమని చెప్పారు.

మంత్రివర్గం ఏర్పాటు పూర్తి చేయాల్సింది

9 రాష్ట్రాలలో ఎన్నికలు ప్రకటించటానికిముందు పూర్తి మంత్రివర్గం ఏర్పాటును కేంద్రం ప్రకటించి వుండాల్సింది పాట్నాలో విలేకరులతో నేడు మాట్లాడుతూ శ్రీ చావన్ అన్నారు. రాష్ట్రాలలో రెండు రోజుల ఎన్నికల పర్వమున ముగిసిన అనంతరం ఢిల్లికి బయలుదేరుతూ ఆయన పై విధంగా అన్నారు.

కాంగ్రెసు అధికారంలో వచ్చినట్లయితే తిరిగి అత్యవసర పరిస్థితి ప్రకటిస్తుందా అని ప్రశ్నించగా భవిష్యత్‌లో అత్యవసర పరిస్థితిని తిరిగి విధించే ప్రశ్నే లేదని తాను అనేకమార్లు స్పష్టం చేశానని అన్నాడు.

అత్యవసర పరిస్థితి విధింపుపై మాజీ ప్రధాని తనతో ఎప్పుడూ సంప్రదించ లేదని, అత్యవసర పరిస్థితి విధించిన మరుసటి రోజు ఉదయం తనకు ఆ విషయం తెలిసిందన్నారు.

విదేశాంగ శాఖ వైఫల్యాన్ని చూచి తనకు నవ్వు వస్తోందని శ్రీ సంజయ్ గాంధీకి వుండేదా అని ప్రశ్నించగా తన మంత్రిత్వశాఖ వైఫల్యాన్ని చూచి తనకు ఎవరికీ వుండేది కాదని ఆయన అన్నారు.

జనతా పార్టీ నాయకులు ఆరోపిస్తున్నట్లు విధంగా శ్రీమతి గాంధీ తెరవెనుక వుండి కాంగ్రెస్ వ్యవహారాలను నడిపిస్తున్నారా అని ప్రశ్నించగా ఆమె పర్యింగ కమిటీ సభ్యురాలు మాత్రమే. ఇతరుల మాదిరిగానే ఆమె పార్టీ నాయకురాలని" శ్రీ చావన్ అన్నారు.

42 వ రాజ్యాంగ సవరణను పార్లమెంటులో ఖండించే విషయంపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం పై పార్టీ పై భరిని పార్లమెంటులో, బయట వివరించానని అన్నారు.

కాంగ్రెసు అవకాశాలు

9 రాష్ట్రాలలో కాంగ్రెసుపార్టీ అవకాశాలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానాలను దాటవేశారు.

తాను ఇంతవరకు నాలుగు రాష్ట్రాలలో పర్యటించానని కాంగ్రెసు అవకాశాలపై ముందుగానే వ్యాఖ్యానించ ఇష్టపడని ఆయన అన్నారు.

శ్రీయాదవ్ ఆశాభావం

ఆక్లాండ్, జూన్ 8

హర్యానా, ఢిల్లీ, యు. పి. బీహార్‌లలో అత్యధిక నియోజకవర్గాల్లో కాంగ్రెస్, జనతా పార్టీలమధ్య పోటీ పోటా పోటీగా ఉందని మాజీ కేంద్ర మంత్రి శ్రీ జగ్జీవన్ యాదవ్ అంచనా.

ఈరాష్ట్రాలలో ఇండిపెండెంట్లసాయంతో కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పరచగలదని కూడా ఆయన చెప్పాడు.

ఉత్తర ప్రదేశ్‌లో మొత్తం 425 స్థానాలకూ 216 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకున్న 1974 ఎన్నికల నాటి కంటే ఇప్పుడువారిస్థితి మెరుగన గలదని ఆయన చెప్పాడు.

మార్చి లోక్‌సభ ఎన్నికలలో కంటే కాంగ్రెస్‌కు 10 నుండి 12 శాతం ఎక్కువ ఓట్లు వస్తాయన్నాడు.

దేశంలో ఇక ఎమర్జెన్సీ లేదు గనుక మీసాసా రద్దు చేయాలని కోరాడు.

కేంద్ర కమ్యూనికేషన్‌ల మంత్రి శ్రీ అర్జున్ సింగ్, వ్యవసాయ మంత్రి శ్రీ ప్రకాష్ సింగ్ బాదల్‌పై క్రిమినల్ కేసులను జనతా ప్రభుత్వం అకారణంగా ఉపసంహరించిందన్నారు. అనేక విచారణ కమిషన్‌ల నియామకం కూడా సమర్థనీయం కాదన్నాడు.

జనతా గాలి లేదు

కాంగ్రెస్ విజయావకాశాలపట్ల అంత ఆశాభావంతో ఎలాఉన్నారని ప్రశ్నించగా ఇప్పుడు జనతా గాలిలేదని, టికెట్లకోసం కుమ్ములాటలతోసహా అనేక సమస్యలపై జనతాలో కీచులాటలుచూసి ప్రజలు ఆశాభంగం చెందారన్నారు.

అత్యవసర పరిస్థితుల ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఉద్యోగులు, కార్మికులవల్ల జనతా ప్రభుత్వానికి ఇచ్చిన హామీ విధానం లేదన్నారు.

అధికార జనతా అభ్యర్థిపై తిరుగుబాటు అభ్యర్థి ఆరోపణ

పాట్నా, జూన్ 8

పాట్నా నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న అధికార జనతాపార్టీ అభ్యర్థి మహమ్మద్ షహబుద్దీన్ ప్రకటించిన వివరాలు బట్టి తిరుగుబాటు వుందని అదే నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న తిరుగుబాటు జనతా అభ్యర్థి శ్రీ విమల్ కుమార్ సిన్హా ఆరోపించాడు.

తాను పై మేరకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారికి ఒక లేఖ వ్రాశానని, తన ప్రత్యర్థి తనకు 26 సంవత్సరాలని తప్పుడు ప్రకటన చేస్తూ ఎన్నికల శాసనానికి వ్యతిరేకంగా సమయంలో దరఖాస్తు చేశారని, షహబుద్దీన్ 1953 ఆగస్టు 20 న జన్మించారని తానా లేఖలో వివరించానని శ్రీ సిన్హా పత్రికా గోష్ఠిలో తెలిపాడు.

వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత

శ్రీ యల్లమందారెడ్డి ప్రసంగం

బొంబాయి, జూన్ 8

నానాటికి పెరుగుతున్న ధరల అదుపు చేసేందుకు, కార్మికులు కనీస కొర్కెల సాధనకు దేశ ఆర్థిక వ్యవస్థ పరిరక్షణకు, ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, పరిరక్షణకు నేటి దేశ పరిస్థితుల దృష్ట్యా విస్తృతమయిన ప్రజాతంత్ర వామపక్ష శక్తుల ఐక్యత అవసరమని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ యల్లమందా యల్లమందారెడ్డి అన్నారు.

బొంబాయి వర్లీ ప్రాంతంలోని జాతీయ పరిశ్రమల్లో పనిచేసే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ పై విషయం తెలిపారు. 300మందికిపైగా పార్టీ కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు.

అత్యవసర పరిస్థితి కాలంలో జరిగిన తుర్పీనియోగాలు, కాంగ్రెసును ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రజలు ఓడించిన విషయాలు ఇటీవల రాజకీయాల్లో వచ్చిన మార్పులను వివరించారు, ప్రస్తుత ప్రత్యేకమైన పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ పాత్రను జనతా పార్టీ కార్మికుల పోరుని చూపుతున్న వైఖరిని తెలిపారు.

సమావేశంలో నగర కమ్యూనిస్టు సమితి సెక్రటేరియట్ సభ్యులు గిర్నీకామ్‌గార్ యూనియన్ కార్యదర్శి శ్రీ జి. వి. చిట్నీస బొంబాయిలో ఆంధ్ర యువజన సంఘ కార్యదర్శి శ్రీ కె. దేవయ్య పేదిక నడుపరించారు. సభకు నగర కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ ఎం. వి. రామదాసు అధ్యక్షత వహించారు.

పొగాకు కార్మికుల కనీసవేతన చట్టం అమలుపై స్టేను రద్దుచెయ్యాలి

ప్రకాశంజిల్లా పొగాకు కార్మికసంఘ కార్యదర్శి శ్రీ మిడసల వెంకటసుబ్బయ్య ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, జూన్ 8

పొగాకు పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1972 లో కనీస వేతనాలు నిర్ణయించింది. గ్రేడర్ (శ్రీకి) 1 కి రొజుకు రు. 3.60 దిన వేతనం నిర్ణయించింది. ఈ వేతనాలు అనాటి ధరలకు అనుగుణముగా లేవని, పునరాలోచించి, న్యాయమైన పద్ధతిలో కనీస వేతనాలు నిర్ణయించాలని కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతూ ఆందోళన చేసిన పరిణామంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరి లా వేజ్ బోర్డును నియమించింది. యీ బోర్డు కొన్ని మార్పులూచేర్పులు సూచించి ప్రభుత్వానికి కనీస వేతనాలు సిఫారసు చేసింది. కాని బోర్డు సిఫారసు చేసిన వేతనాలను ప్రభుత్వం కొంత తగ్గించి, శ్రీకి రోజు 1 కి రు. 6-25, పురుషునకు రు. 7-00 ఖరారాయి 1976 లో జీవో చేసింది. [శ. యం. యస్. నెం. 165/తేది 24-2-77]

ఈ ఉత్తర్వు 1976 నుండి అమలులో వున్నది. కాని ప్రకాశం, గుంటూరు జిల్లాలలో 57 పొగాకు కంపెనీల యజమానులు పై తెల్పిన వేతనాలు చాలా అధికముగా వున్నవని యీ వేతనాలు చెల్లించలేమని, జి. యం. యస్. నెం. 165 / తేది 24-2-76 ప్రభుత్వ ఉత్తర్వును విజయవాడనిచ్చి కోరుతూ (స్టే యివ్వవలసినదని) ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసి కొన్నారు. (పిటిషన్ నెం. 1351/1977 తేది 21-4-77)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య పిటిషన్ దాఖలులో ఒకరుగా వున్నారు.

ఈ పిటిషన్ విచారణ కోరకు ప్రభుత్వ కార్యదర్శికి హైకోర్టువారు నోటీసు యిచ్చి హాజరుకావలసినదిగా కోరియున్నారు.

కాని ప్రభుత్వం తరపున ఎవ్వరూ కోర్టుకు హాజరు కానందున హైకోర్టు ఎక్స్ పార్టీ 'స్టే' యిచ్చింది.

ప్రభుత్వం తరపున హాజరు కానందున ఎక్స్‌పార్టీ స్టే యిచ్చినందున 57 పొగాకు కంపెనీలలో పనిచేస్తున్న 2 లక్షలమంది కార్మికులకు కనీస వేతనాలు చెల్లించుకు నిలిచిపోయినది. కార్మికులు యిబ్బందులకు గురి అవుచున్నారు. ప్రభుత్వం తరపున హైకోర్టుకు హాజరై కోర్టువారు యిచ్చిన ఎక్స్‌పార్టు స్టేని తొలగించుటకు 2 లక్షల మంది కార్మికులకు వేతనాలు చెల్లించుటకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రకాశం జిల్లా పొగాకు కార్మికసంఘ కార్యదర్శి శ్రీ మిడసల వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కందుకూరులో జవాబుదారి అధికారికి మెమొరాండం

కందుకూరు, జూన్ 8

ప్రకాశంజిల్లా కందుకూరు తాలూకా అమానంబరి కొండపి ఏర్కాలో మేనెల 27 వ తేదీన ప్రారంభించబడింది. 300 మంది వ్యవసాయ కార్మికులు ఇండ్లస్థలాలకొరకు అందు కొరకు అర్జీలు తీసుకొని శాసన సభ్యులు శ్రీ దివి శంకరయ్య నాయకత్వాన వెళ్ళి జవాబుదారి అధికారికి సమర్పించారు.

గత 5 సంవత్సరములుగా మంది కూడా అర్జీలు ప్రభుత్వఆధీనంలో మ్రగ్గుతున్నవని ఎమర్జెన్సీ కారణముగా కూడా అని సమర్పించినందిలేదని మెమొరాండములో వివరించడము జరిగింది. 30 వ తేదీ పొన్నలూరుపిర్కా జమాబందిలో 150మంది జూన్ 3 వ తేదీ సింగరాయకొండ జమాబందిలో ఈ 150 మంది పాల్గొన్నారు.

శ్రీ శంకరయ్య పాల్గొన్న మూడురోజుల జమాబంది కార్యక్రమములోను తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రావూరి వెంకయ్య, రైతుసంఘ నాయకులు శ్రీ కె. నవనరెడ్డి, వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీ కూనంనేని రాములు, శ్రీ నన్నూరి గురవయ్య, శ్రీ కల్లూరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. జమాబంది అధికారుగా వ్యవహరించిన కలెక్టరు పి. ఎ. పీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని హామీ యిచ్చారు. [వి. వి.]

బాలల అకాడమీ సభ్యులకు బహుమతులు

(విశాలాంధ్ర విలేకరి)

తణుకు, జూన్ 7

ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ "ఆంధ్రప్రదేశ్ సందర్శన"లో మేనెల 28వ తేదీన తణుకు "జయప్రకాష్ బాలానందము"లో పరిషత్ హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ వి. వి. వీరరామయ్య నాయకత్వములో ఈ యాత్రలోని అకాడమీ సభ్యులకు, బాల బాలికలకు, ఎర్రగులాబీలు, భగవద్గీత పుస్తకములు విద్యార్థుల ప్రవర్తన వియమావళి, మొదలగునవి బహూకరించారు. నాటి సభకు వచ్చిన గోదావరిజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ వి. వి. వీరరామయ్య పెరవలి సమితి బి. డి. ఓ. శ్రీ వై. వి. కుమార్, అకాడమీ నిర్వాహకులు శ్రీ సుబ్బరామయ్య, మద్దివట్ల సూరి, నిసి దర్శకులు శ్రీ పేకేటి శివరాం మొదలగువారు ఆంధ్రప్రదేశ్ ప్రగతి, బాలల అకాడమీ కృషిని గూర్చి ప్రసంగించారు. జయప్రకాష్ బాలానందం నిర్వాహకులు శ్రీ కోనూరి సుందర రామదాసు వందన సమర్పణ చేశారు. దర్శకులు పేకేటి శివరాం రంగుల వర్ణ చిత్రం దాక్యుమెంటరీ ఫిలిమ్ తీశారు. ఈ సభకు తణుకు తహశీల్దారు యిరగ పుర ప్రముఖులు హాజరయినారు.

సభలు-సమావేశాలు

వరంగల్‌జిల్లా యువజన విద్యార్థి సమాఖ్య సంయుక్త విస్తృత కార్యవర్గ సమావేశం జూన్ 12 వ తేదీ ఆదివారంఉదయం 10 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

కృష్ణాజిల్లా దివి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ జనరల్‌బాడీ సమావేశం జూన్ నెల 12 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.

1979 కి సోమశిల ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం పూర్తి

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

[విశాలాంధ్ర విలేకరి]

నెల్లూరు, జూన్ 8

కృష్ణానదిని పెన్నా ఉపనది అయిన సుండు నదితో కలిపే రు. 2 కోట్ల పథకాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

శ్రీశైలం ప్రాజెక్టు పశ్చిమంగా వున్న మిట్ట కొండలవద్ద యీ ప్రాజెక్టులో భాగంగా సూయిస్ లను నిర్మించడం జరుగుతుందని, యీ పనిని జూలై నుండి చేపట్టడం జరుగుతుందని నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి అన్నారు.

మద్రాసు నగరానికి 15 శతకోటి ఘనపుటడుగుల కృష్ణానది జలాలను మళ్ళించాలనే పథకంలో భాగమే యీ సూయిస్ నిర్మాణ పథకం. దీనివల్ల కృష్ణానది జలాలు రాయలసీమ ప్రాంతాల ఇరిగేషన్‌కు అందిందటమే గాక నెల్లూరు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల ఎగువ భూములకు, మెట్ట భూములకు నీటి సరఫరా అభ్యమవుతుంది.

రు. 30 కోట్ల వ్యయమయ్యే సోమశిల ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణాన్ని ముందుగా సోమశిల రిజర్వాయర్ నుండి నదీ జలాలు మరలించే పథకంతో జత పరచడం జరిగిందని శ్రీ వెంగళరావు చెప్పారు. దీనివల్ల ఆనన ప్రణాళికలో చేర్చడం జరుగుతుందన్నారు. రు. 18 కోట్ల వ్యయమయ్యే సోమశిల ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం 1979 జూన్ ఆఖరుకు పూర్తి అవుతుందన్నారు.

చక్కెర ఫ్యాక్టరీకి శంకుస్థాపన

ఇక్కడకు 2 కిలో మీటర్ల దూరంలోగల పోతిరెడ్డిపాలెంలద్ద కొవ్వూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణానికి ముఖ్య మంత్రి శంకు స్థాపన చేశారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి రు. 7.50 కోట్ల వ్యయమవుతుంది.

ఈ షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభంలో రోజుకు 1250 టన్నుల చెరకును ఆడగలదు. నెమ్మదిగా దీనిని రోజుకు 2 వేల టన్నుల చెరకు ఆడే శక్తి వరకు విస్తరింపచేయటం జరుగుతుంది.

ఈ ఫ్యాక్టరికి 3500 మంది రైతులు రు. 70 లక్షల బాటా ధనాన్ని చెల్లించారు. ఈ రైతులలో ఒక ఎకరం, అంతకన్నా తక్కువగా వున్న రైతులు 1743 మంది వున్నారు. వీరిలో షెడ్యూలు కులాలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారు కూడా వున్నారు. మొత్తం బాటాదార్లలో 50 శాతం మంది యితర తరగతులకు చెందిన వారే వుండటం యీ ఫ్యాక్టరీ యొక్క ప్రత్యేకత.

తమ వంతు బాటాగా యీ ఫ్యాక్టరికి రాష్ట్ర ప్రభుత్వం యిప్పటి వరకు రు 45 లక్షలు చెల్లించింది. వ్యవసాయ శాఖ చెరకు పంట పండించేందుకు పథకం రూపొందించిన నెల్లూరు, కొవ్వూరు తాలూకాలలో వరిమిల్లు తప్ప యీ ఫ్యాక్టరీ వుం

ముచ్చటయిన అచ్చుపనులకు
స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-4.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

No. DS/W/BZA/17/77

దీ క్రింది వస్తువులకు విడివిడిగా ఓపెన్ టెండర్లు కింది సంతకందారుడివద్ద ది 11-7-1977 న 15-00 గంటల వరకు కోరబడుచున్నది.

టెండరు నెం.	వివరణ	సుమారు విలువ	ఇ.యి. డిపాజిట్
	ట్రాంక్ వెంట 40 మి మీ గేజ్ గట్టి మరియు మన్నికగల సోన్ బల్లాస్ సప్లయి చేసి విక్రయించుట.		
79/77	గుంటకలు మరియు ద్రోణాచలం స్టేషన్‌ల మధ్య 1000 cum	45 000/-	1 125/-
80/77	ద్రోణాచలం కృష్ణా కోన స్టేషన్‌ల మధ్య 3.500 cum	125 000/-	3 125/-
81/77	కృష్ణా కోన నంద్యాల స్టేషన్‌ల మధ్య 2 000 cum	70 000/-	1,750/-
82/77	నంద్యాల . గిద్దలూరు స్టేషన్‌ల మధ్య 2 000 cum)	70 000/-	1 750/-
83/77	గిద్దలూరు దొనకొండ స్టేషన్‌ల మధ్య 2 000 cum	70 000/-	1 750/-

(అయిదు అయిటములు మాత్రం)

పై అయిదు విడి విడి టెండర్లు విస్తీర్ణ ఫారములో వున్న టెండరు ఫారముల కొరకు డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్సు) వారి దక్షిణమధ్య రైల్వే, విజయవాడ వారి మండి నగదు రశీదు దాఖలు చేసి పొందవచ్చును టెండరు ఫారము వ్యయంగా రీసుకొనిల్లయితే రు 10/ లు పోస్టు ద్వారా కావలసినట్లయితే రు 25/. లు చెల్లించాలి టెండరు ఫారములు అరీదు డివిజనల్ క్యాషియర్(రిసీపే) దక్షిణమధ్యరైల్వే విజయవాడ లేక దక్షిణమధ్య రైల్వేలో ఏ స్టేషను మాస్టరైన కయినా చెల్లించి అరీదును పై కార్యాలయమునకు టెండరు పేపర్లు అందజేయుటకు దాఖలు చేయాలి టెండరు ఫారము అరీదును తిరిగి చెల్లించబడదు. టెండరు ఫారములు మార్చుకొనరాదు.

టెండరు ఫారములు తారీ చేయుటకు ఆఖరు తేదీ 8-7-1977
డి ఎస్/ఎ/ విజయ్ ఎకు ఇ. యం డి, చెల్లించుటకు చివరి తేదీ. 8-7-1977
టెండర్లు చెల్లించుటకు చివరి తేదీ 11-7-77 15-00 గంటలు
టెండర్లు తెరచు తేది. వనయము 11 7-1977 న 15-30 గంటలకు

(సం.) డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్సు)
PUB 97/77-78 విజయవాడ.

మార్కెట్ ధరలు

విజయవాడ జూన్ 8

విజయవాడ అసిస్టంట్ మార్కెటింగ్ డైరక్టర్ నేడు అందజేసిన 7 6-77 నాటి టోకు ధరలు క్వింటాల్‌కు పంచి ఇచ్చినవి. వస్తువులు మినహా)

ధాన్యం

	సుమారు	అత్యుత్తమ
విజయవాడ	104 00	88 00

బియ్యం

విజయవాడ	184 00	155 00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	235.00	275 00
నాగమండ్రి	—	—
గుంటూరు	255 00	28 .00
	పెసలు	శనగలు
విజయవాడ	215.00	175.00
నాగమండ్రి	—	—
గుంటూరు	205 00	160 00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	950 00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	179 50	155.00

ధనియాలు

విజయవాడ	675.00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	495 50	445.50

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	725 00	650.00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	420 00	320 00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	700.00	800.00

బంగారం-వెండి

	10 గ్రాముల
బంగారం స్టాండర్డ్	605 00
వెండి ప్యూరిటీ (కిలో)	1180 00

బూర్గుంపహాడ్, సత్తుపల్లి, మధిర తాలూకా రైతుమహాసభలు

ఖమ్మం జూన్ 8

ఖమ్మంజిల్లా బూర్గుంపహాడ్ తాలూకా రైతు మహాసభ గత నెల 26 వ తేదీనాడు మణుబోయినగుడెం గ్రామంలో జరిగింది సభకు తాలూకా నలుమూలల నుండి 4 వందల మంది ప్రతినిధులు పాల్గొన్నారు సభకు శ్రీ కందుల బంధారెడ్డి శ్రీ కమిటా రామచంద్రయ్యలు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వై. ఎం. కృష్ణారావు కార్యదర్శి శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావులు నేడు రైతాంగం అనుభవిస్తున్న యిబ్బందులు, ప్రభుత్వం గూండా చర్యలు, సంఘ నిర్మాణం గురించి రిపోర్టు లిచ్చారు ఇంకా జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు. జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ రేగళ్ళ చెన్నారెడ్డి జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వానిరెడ్డి వెంకటపతి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. విశ్వేశ్వరరావులు మాటాడారు

శ్రీ కందుల బంధారెడ్డి అధ్యక్షులుగాను, ఉపాధ్యక్షులుగా శ్రీ బత్తినేని పిచ్చయ్య, కార్యదర్శిగా శ్రీ చిగురుపాటి భద్రయ్య, సహాయ కార్యదర్శిగా దాల్ల వెంకటేశ్వర రావులతో పాటుగా 11 గురితో కార్యవర్గాన్ని 31గురితో తాలూకా రైతుసంఘ కౌన్సిల్‌ను, జిల్లా రైతుమహాసభకు 65 గురిని ప్రతినిధులుగా ఎన్నుకున్నారు.

సత్తుపల్లి తాలూకా రైతు మహాసభ

ఖమ్మంజిల్లా సత్తుపల్లి తాలూకా రైతు మహాసభ గత నెల 30 వ తేదీనాడు గుమ్మడవల్లి గ్రామంలో కండి పుల్లారెడ్డి శ్రీ రామినేని శరయ్య అధ్యక్షతన జరిగింది తాలూకాలోని 40 గ్రామాల నుండి 4 వందల మంది ప్రతినిధులు పాల్గొన్నారు రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ వి. హెచ్. రాజేశ్వరరావు, సహాయ కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్యలు రైతు సమస్యలపైనరిపోర్టు యిచ్చారు.

జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ రేగళ్ళ చెన్నారెడ్డి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ వానిరెడ్డి వెంకటపతి సందేశాలిచ్చారు.

శ్రీ దొడ్డాకుల నారాయణ అధ్యక్షులుగాను, ఉపాధ్యక్షులుగా శ్రీ దాదర్ల వెంకటేశ్వర రావు, కార్యదర్శిగా శ్రీ పోలిన వెంకటేశ్వర రావు సహాయ కార్యదర్శిగా శ్రీ పూల వీరాస్వామితో పాటుగా 7 గురితో కార్యవర్గాన్ని 31గురితో తాలూకా రైతుసంఘ కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు తాలూకాలో వివిధ సమస్యలపైన తీర్మానాలు గావించారు.

మధిర తాలూకా రైతు మహాసభ

ఖమ్మంజిల్లా మధిర తాలూకా రైతు మహాసభ గత నెల 29 తేదీనాడు బ్రాహ్మణపల్లిగ్రామంలో ఉత్సాహంగా జరిగింది తాలూకా వివిధ ప్రాంతాలనుండి 150 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

తొలుత ప్రతినిధులంతా తెలంగాణా పోరాట కాలంలో ప్రభుత్వ నిర్బంధ విధానానికి గురై అసువులు బాసిన 8 మంది మృతవీరుల సమాధులవద్దకు వెళ్ళి శ్రద్ధాంజలి ఘటించారు సమాధులవద్ద రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి శ్రీ సి హెచ్ రాజేశ్వరావు రైతు సంఘ పతాకాన్ని ఎగురవేశారు. మహాసభకు గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్రీ కొంగర అప్పయ్య అధ్యక్షత వహించారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నల్లమోతు సిద్ధయ్య ప్రతినిధులకు స్వాగతం చెప్పారు

రాష్ట్ర రైతుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్య మహాసభను ప్రారంభించారు.

సభకు రాష్ట్ర రైతుసంఘ నాయకులు కార్యదర్శి శ్రీ సి హెచ్ రాజేశ్వరావు, జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ రేగళ్ళ చెన్నారెడ్డి ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పాడువల్లి పుల్లయ్య, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వానిరెడ్డి వెంకటపతి, జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ కర్నాటి కృష్ణమ్యోలు మాట్లాడారు.

మహాసభలో శ్రీ కొంగర అప్పయ్య అధ్యక్షులుగాను ఉపాధ్యక్షులుగా శ్రీ యాకగాని వెంకయ్య, కార్యదర్శిగా శ్రీ పాడువల్లి వెంకటేశ్వరావు సహాయ కార్యదర్శిగా శ్రీ గంగనేని వీరాస్వామితో పాటుగా 7 గురు కార్యవర్గ సభ్యులుగాను, 31 మందితో తాలూకా రైతు సంఘ కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు. జిల్లా మహాసభకు 60 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు. వివిధ సమస్యలపైన మహాసభలో తీర్మానాలు గావించారు. [వి. వి.]

నిజామాబాద్ జిల్లా కామారెడ్డి తాలూకా కమ్యూనిస్టుపార్టీశాఖ కార్యదర్శుల సమావేశం తాలూకాపార్టీ కార్యదర్శిగా శ్రీ కె. ఏ. రాందండ్రా గౌడను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

రేడియో

శుక్రవారం . జూన్ 10
శ 1899 జ్యేష్ఠ 20

హైదరాబాద్-ఎ

ప్రసారము I
6 00 వందేమాతరం; 6.55 మహబూబ్‌నగర్ జిల్లా సమాచారలేఖ; 7 15 గాంధీమార్గం; 7 30 చిత్రసీమ; 8.30 కె విజయలక్ష్మి . గానం; 9 00 ప్రసార సమాప్తి.

ప్రసారము II
11.45 చిత్రసీమ; 12 (5 కె విజయలక్ష్మి . గానం; 12.20 హిందీ పాఠం; 1 00 చిత్రసీమ; 2 10 సంగీత సుధ 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారము III
5.15 కె విజయలక్ష్మి గానం; 5 30 సంగీత శిక్షణ (విజయవాడ నుండి ; 8 00 చిత్రగీతములు; 8 15 మీరు కోరిన పాటలు; 8.45 సంగీత సుధ. 9.30 దక్షిణ ప్రాంత సంగీత సభ; 10 30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I
5.55 వందేమాతరం; 6.55 జిల్లా సమాచార లేఖ; 7-15 గాంధీ మార్గం; 7.30 లలిత సంగీతం; 7 45 చిత్రతరంగిణి; 8.30 కె. అంబుజవల్లి - వీణ; 9 00 ప్రసార సమాప్తి.

ప్రసారము II
11.45 చిత్రతరంగిణి; 12.05 కె అంబుజవల్లి - వీణ; 1 00 చిత్రతరంగిణి; 2.10 చిత్రతరంగిణి; 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారము III
5.15 చిత్ర సంగీతం; 5.30 సంగీత శిక్షణ (సీనియర్లకు ; 5 45 హిందీపాఠం 6 30 చిత్రతరంగిణి; 8 00 యువవాణి; 9 15 స్పాట్ లైట్; 9 30 దక్షిణప్రాంత సంగీత సభ; 10 30 ప్రసార సమాప్తి.

పులిగడ్డ అక్విడక్టు విస్తరణ పథకం ప్రారంభోత్సవ సందర్భముగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం

రామకృష్ణ మిరర్ ఇండస్ట్రీస్
పోస్ట్ : 5150 పి పి.
పోర్టురోడ్డు, బందరు

మేరుగు నాగేశ్వరరావు
బి. ఎ. కాంట్రాక్టర్
తరకటూరు, బందరు తాలూకా

తిరుమలశెట్టి గోపాలకృష్ణమూర్తి
కాంట్రాక్టర్ పి డబ్ల్యు డి.
శ్రీకాకుళం కృష్ణాజిల్లా

పితాల వెంకటరత్నం B Sc
కాంట్రాక్టర్ పి డబ్ల్యు డి.
కృష్ణలంక విజయవాడ

టి. కుమారస్వామినాయుడు
కాంట్రాక్టరు పి డబ్ల్యు డి.
శ్రీకాకుళం కృష్ణాజిల్లా

పెక్కో మిరర్ ఇండస్ట్రీస్
బందరు రోడ్డు
విజయవాడ

సూర్య మోటార్ వర్క్సు
బీసెంట్ రోడ్
విజయవాడ-2

ప్లయింవుడ్ సిండికేట్
బందరు రోడ్డు
విజయవాడ

శ్రీ టి. వెంకటేశ్వరరావు
శ్రీ హరికోట
కంట్రాక్టరు, నూజ్జూరుపేట, నెల్లూరుజిల్లా

శ్రీ ధనలక్ష్మి ఖాదీభాండార్
పి. కోటయ్యగారు
గవర్నరుపేట, విజయవాడ

శ్రీ బొప్పన అర్జునరావు
కంట్రాక్టరు
కొత్తపేట

శ్రీ పరుచూరి మస్తాన్‌రావ్
కంట్రాక్టరు
బందలాయిచెర్వు

శ్రీ పరుచూరి సుబ్బారావు
కంట్రాక్టరు
బందలాయిచెర్వు

శ్రీ పరుచూరి పుయ్యూరు
కంట్రాక్టరు
బందలాయిచెర్వు

శ్రీ కాగితాల గోవర్ధనరావు
కంట్రాక్టరు
కోడూరు

శ్రీ వి, వి. రాఘవయ్య
కంట్రాక్టరు
అవనిగడ్డ

శ్రీ మండలినారాయణరావు
కంట్రాక్టరు
పులిగడ్డ

శ్రీ మండలి ప్రసాదరావు (B. Sc.)
కంట్రాక్టరు
పులిగడ్డ

శ్రీ కాకర్ల వెంకటరత్నం
లారీ ఓనరు
అవనిగడ్డ

శ్రీ ఎస్.రామమోహనరావు
కంట్రాక్టరు (P. W. D.)
శ్రీ కాకుళం

శ్రీఅన్నపురెడ్డిసత్యవారాయణ
శ్రీ కోట కేశవ పెరుమాళ్ళు
మాజీ సమితి ప్రసిడెంటు, అవనిగడ్డ సమితి

శీలం బుచ్చియ్య
మెడికల్ స్టోర్సు, కాంట్రాక్టరు
శ్రీ కాకుళం.

పులిగడ్డవద్ద క్యాంప్ బెల్ అక్విడక్టు విస్తరణ పథకము ప్రారంభోత్సవము నేడే

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారిచే ఉదయం గం. 11.30 నిలకు ప్రారంభించబడును

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
గౌ॥ శ్రీ జలగం వెంగళరావుగారు

క్యాంప్‌బెల్ అక్విడక్టు విస్తరణ పథకము

కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజి దిగువన 41 మైళ్ళ దూరం ప్రవహించిన తరువాత రెండు భాగాలుగా ఒకటి పులిగడ్డ రెండు కృష్ణా నదిగా రూపాంతరంగా చీలిపోతుంది పులిగడ్డపాయ తూర్పుదిశగా 21 మైళ్ళు ప్రవహించి సముద్రంలో కలుస్తుంది. నదీ పాయ దక్షిణ దిశలో 21 మైళ్ళు ప్రయాణించి సముద్రాన్ని చేరుకుంటుంది ఈ రెండు పాయల మధ్య ప్రాంతమే దివిసీమ తూర్పు దక్షిణ దిక్కుల సముద్రం తాకుతూ వుంటుంది ఈ ద్వీపం సుమారు 150 చదరపు మైళ్లు ఈ సీమ సారవంతమైనది ఇక్కడి నేలలు సారహీన ప్రదేశం నుండి విడిపోయి ఇంజనీర్ల గుర్తింపును పొందాయి. పరిణామంగా, ఈ సీమ భూమి లన్నీ ఇరిగేషన్ క్రిందకు తీసుకురావడానికి 1904 మరియు 1908 మధ్య

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సీనియర్ సివిల్ ఇంజనీరు
శ్రీ జె ఎ మ రెడ్డిగారు
బి ఇ యం. ఇ పిహెచ్డి.

కృష్ణానదిపై బ్రహ్మాండమైన వంపింగ్ స్కీము అమలులో పెట్టబడింది లిఫ్టు ఇరిగేషన్ క్రింద అయకట్టు 1935 నాటికి 24 000 ఎకరాలకు చేరింది. అదు అడుగుల వ్యాసముగల గొట్టములతో 360 హెచ్ పి శక్తిగల బృహత్తర డీసెల్ ఇంజన్ పంపు సెట్లు దాదాపు 27 ఏండ్లుగా పనిచేస్తూ వచ్చాయి 1935 నాటికి వాటి అయుః ప్రమాణం ముగియడంతో వాటి స్థానే తగు వ్యయంతో కొత్త పంపుసెట్లను నెలకొల్పవలసి వచ్చింది మొత్తం వంపింగ్ వ్యవస్థను పునరుద్ధరించే విషయంపై అనాటి ఇంజనీర్లు విమర్శనాత్మకులై వుండగా, కృష్ణానది ఎడమ కరలకు గుండేరు కాల్వకు మధ్యగల దాదాపు 1 25 లక్షల ఎకరాలకు కూడా నీటి వాడుదల సౌకర్యం వసతికలుగు చేయవచ్చు అడిందని ఇందుకు గాను బందరు కాల్వ 4/5 మైలు వద్ద కుడివైపునుండి మరొక

విజయవాడ సర్కిల్ నీటి పారుదల శాఖ సూపరింటెండెంటు ఇంజనీరు
శ్రీ సి. ఆర్. యం. పట్నాయక్
బి ఇ, ఎ యం ఐ ఇ

పెద్ద ప్రధాన కాల్వను త్రవ్వించే పథకం రూపొందించబడింది. ఇది కృష్ణా ఈస్టు బ్యాంక్ కాలువ విజయవాడనున్నది దీని క్రింద విజయవాడ, గన్నవరం, బందరు దివి తాలూకాలలో అనేక ప్రాంతాలున్నూ పూర్వపు వంపింగ్ స్కీము లో వున్న 24 000 ఎకరాల ఆయకట్టుతో చేర్చబడి నవి దివిసీమకు ఈ కాలువ నీరు వెళ్ళడానికి గాను కృష్ణానది తూర్పుపై పులిగడ్డ వద్ద అక్విడక్టును 6 50 లక్షల రూపాయలతో కట్టడమైంది. ఈ అక్విడక్టు సుమారు 42 000 ఎకరాలకు సరిపడే నీరు ప్రవహించుటకు తగినట్లుగా కట్టబడింది. ఈ అక్విడక్టు క్రింద దివిసీమలో ప్రస్తుతం 56 000 ఎకరాలు సాగు అవుచున్నది. ఇదిగాక మరొక 8000 ఎకరాల సాగుకు అవకాశం కూడా వుంది.

ఈ 8000 ఎకరాల ఆయకట్టు అభివృద్ధి కాకపోవడానికి ప్రధాన కారణం వున్న అక్విడక్టు ద్వారా తగినంత నీరు ప్రవహించక లేకపోవడమే ఇదికాక మరో 6 000 ఎకరాలుకూడా సాగుకుపచ్చే అవకాశం వున్నట్లు సర్వేలో వెల్లడైంది. మొత్తం 70,000 ఎకరాలకు సరిపడా నీటిని సరఫరా చేయాలంటే అక్విడక్టును మెరుగుపరచవలసిన అవసరం వున్నదని గ్రహించి ప్రభుత్వము వారు సుమారు రు 28 50 లక్షల వ్యయంతో పులిగడ్డవద్ద వున్న ఈ క్యాంప్‌బెల్ అక్విడక్టును అభివృద్ధిపరచే పథకాన్ని మంజూరు చేశారు. ఈ పథకం క్రింద, అక్విడక్టు ప్రస్తుతం వున్న 12 అడుగుల వెడల్పుగల రెండు లాంగిట్యూడినల్ పిల్లర్లకు మరొక 8 అడుగుల లోటు కట్టడానికి సంకల్పించడమైంది.

ఈ అక్విడక్టు అభివృద్ధి పనికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ జలగం వెంగళరావు 5.7 1975 న శంకుస్థాపన చేశారు. ఒక్కొక్కటికి అడుగు మాగాలచొప్పున రెండువరుసలలో ఈపని పూర్తి చేయాలని పథకం కార్యక్రమం రూపొందించబడింది. ఇలా అయితేనే 1977 జూన్ నుండి ప్రజలకు దీని ఫలితం అందజేయడం సాధ్యం. అందుకుగాను 1.1.1976 న పని ప్రారంభించబడింది. కొలి 8 మాసాలు ముగిసేసరికి (30 6 1976

పథకం సాంకేతిక లక్షణాలు

10 అడుగుల లోతుగల 8'.6"x 6".6" పైజు కాంక్రీటు బావులను పూర్వం వున్న స్తంభాలకు ఎదురుగా మొత్తం 37 బావులు నిర్మించబడ్డాయి. నదీ గర్భంలో గట్టి పునాది కొరకు 17'-0" లోతువరకు వెళ్ళవలసివచ్చింది ఈపనంతా 93 రోజులు పట్టింది. నదిగర్భంనుండి అసాధారణమైన ఊటను ఎదుర్కొనవలసి వచ్చింది.

25 పెద్ద ఆయిల్ ఇంజన్‌లు. 10 హెచ్. పి. శక్తిగల ఎలక్ట్రిక్ మోటార్లు మూడు నెలకొల్పబడ్డాయి. ఇరువైపులనుండి వచ్చు ఆటు పోటు అలల తాకిడికి అలవాటైన ఈ నిర్మాణ స్థలంలో నీటిస్థాయిని అతి తక్కువలో వుండదానికై ఈ పంపులన్నీ రాత్రింబవళ్ళు పనిచేశాయి.

బావుల త్రవ్వకం ప్రారంభ దశలో ఒక సమస్యగా తయారైన, నెల్లూరు జిల్లాలో నిర్మాణ పనిచేస్తుండగా శిక్షణలైన 25



శ్రీ ఎమ్. వెంకటరమణయ్య
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
కృష్ణా వెస్ట్రన్ డివిజన్, విజయవాడ 1

గురు బావుల త్రవ్వకం పనివార్లను తెచ్చి కోవటంతో అ ఇబ్బంది అధిగమించబడింది. మొత్తం బావి త్రవ్వకం 648 అడుగులు కాగా, సగటు త్రవ్వకం రోజుకు 7 అడుగులు వుంది.

బావులపై కాంటిలెవర్ కాపింగ్ స్లాబులు వేయడంలో ఇబ్బంది మళ్ళీ ఎదురైంది. నిర్మాణం చుట్టూ ఎర్పరచిన మట్టి ఆనకట్టకు వెలుపల నీరునిలిచే స్థాయికి 8 అడుగుల లోతులో చుక్క నీరు లేకుండా స్లాబులు వేయబడ్డాయి.

కొన్ని ప్రాంతాల్లో 12 అడుగుల లోతులోనే ఇంకమన్ను తగలడంతో ఆర్. సి. సి షీట్ పైల్స్ దింపడం పెద్ద బిల్లాంది అయింది. 4½ మందంతో 20 అడుగుల లోతువరకు నిర్మాణానికి ఎదురుగా నదీ గర్భంలో అడ్డుగోడతో ఆర్. సి. సి షీట్ పైల్స్ దింపవలసి వుంది. షీట్ పైల్స్ ముందుగా తయారుచేసి దదరపు అంగుళం

శ్రీ శీలం వీరరాఘవయ్య
పులిగడ్డ అక్విడక్టు కాంట్రాక్టర్

కి 50పౌనులు బరువుగల క్రిగల వాటర్ జెట్‌తో వాటిని లోపలికిదింపడమైనది ఇందుకుఆయిల్ ఇంజన్‌తో నడిచే కంప్రెసర్ ఇన్ పెల్లర్స్‌తో కూడిన ప్రెషర్ పంపులు. 35 నుండి 60 హెచ్ పి. శక్తిగల పంపు సెట్లు వినియోగించబడ్డాయి ఈ పని నిర్వహణకు మలారి మండి నివుంటలైన మోస్లాన్‌ను తెచ్చుకోవడం జరిగింది. బాలాకాలంపాటు వాటర్ జెట్‌కు అవసరమైన శక్తి వృద్ధిచేయడం సాధ్యపడలేదు వాటర్ జెట్ విడిభాగాలకు సరిగా అందనా వీయడం సకాలంగా అమర్చడం సాధ్యంకాలేదు. ప్రయోగం చేయడము, తప్పు దిద్దుకోవడం అనే పద్ధతిపని

పని ప్రారంభమైన రెండు మూడు నెలలకు గాని పరికరాలైన వాటర్ జెట్టింగ్ కాంప్లెక్స్ విజయవంతంగా రూపు దిద్దుకోలేదు. పైలింగ్ పూర్తి కాదేమోనని, పిటిస్థాయికి దిగువన నిర్మాణం రానున్న సంవత్సరంలో వరద తాకిడికి గురవుతుందేమోనని భయపడిన దశ కూడా వుంది. అయితే సిబ్బంది నిరంతర ప్రయత్నాలవల్ల, నెల రోజులలో ఈ కర్తవ్యాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది నది వెడల్పు పొడవున 632 పైల్స్ 20 అడుగుల లోతున దింపబడ్డాయి

అక్విడక్టు అభివృద్ధిలో అనేక విశిష్టమైన సమస్యలు ఇమిడిపోయి వున్నందున అందుకు తగిన డిజైన్ రూపొందించడంపై ఇంజనీర్లు దృష్టిని కేంద్రీకృత పరచవలసి వచ్చింది. అసలు పాత నిర్మాణమే అతరహా నిర్మాణాల్లో విశిష్టమైనట్టిది, అది పూర్తిగా ఇనుక ప్రాంతంలో నెలకొల్పబడి వరద తాకిడికి గురి అవుతూ వుంటోంది. ఈ నిర్మాణం ఎదుర్కొనవలసిన ఆటు పోటుల స్వభావంతీవ్రత అనూహ్యమైనవి దీన్నిలోతన అనంతరం కట్టడపు ప్రస్తుతపునిర్మాణం కదలింపకుండా వుంచే జాగ్రత్త తీసుకొని ప్రస్తుత కట్టడానికి తగు దూరంలో బావుల త్రవ్వాలని ఆ బావులపై కాంటిలెవర్ కాపింగ్ స్లాబ్‌ను అమర్చాలని నిర్ణయించడం జరిగింది. కొత్తకొట్టి స్తంభము కాంటిలెవర్ స్లాబ్ పై నిలిచివుంటుంది ఒక్కమాటలో చెప్పాలంటే, పునాదిపై డైరెక్టుగా కాక ఎక్సెంట్రిక్ బరువుతో హైడ్రాలిక్ కట్టడం, కాబట్టి ఇది పూర్తిగా స్వదేశంలో రూపొందింపబడిన ప్రత్యేక తరహా నిర్మాణము. తొలైనను ఇన్టెగ్రేటెడ్ సంకోచ వ్యాకోచాలకు అనువుగా రూపొందించడం, అడ్డంగా స్లాబ్‌ల కదలిక అవసరం. అయితే అదే సమయంలో. స్లాబ్‌లు, స్తంభాలపై దిగింపబడి వున్నందున వాటిని పైకెత్తే అవకాశంలేదు కొట్టిన చివరలనుసరించి సంఖ్యగల స్తంభాలపై యాంకర్ బోల్టులతోనూ బేసిసంఖ్యగల స్తంభాలపై యూనియన్ బోల్టులతోనూ దిగింపడంవల్ల ఇది సాధ్యమైంది. 1/4" వరిధిగల 30 00" కాంక్రీటు స్లాబ్‌లు అనుమతింపబడిన విస్తరణ శక్తితో నాదింపబడిన గరిష్ట విస్తరణ) అడ్డంగా కదలికను అనుమతించేందుకు, అది సమయంలో పూర్తిగా విలువు కదలికను నిరోధించేందుకు పోర్కుడు న్యూట్రెయినింగ్ యూనియన్ ఆయింటు ఉపయోగించబడ్డాయి.

త్రవ్వకంలో నుండి జారిన అంచనా వ్యయం రు 28 50 లక్షలు అయితే పని

ఆంధ్రప్రదేశ్ విద్యాసాంస్కృతిక శాఖ మాత్యులు (పదాధ్యక్షులు)
గౌ॥ శ్రీ మండలి
వెంకటకృష్ణారావుగారు

న్యాయంలో ఇబ్బందులు . పనికి అనుకూలమైన రుతువులలో పనిచేయవలసి వుండడం వల్ల పని నిర్వహణలో ఇమిడి వున్న చిక్కుల దృష్ట్యా 33 47 శాతం అదనపు వ్యయాన్ని ప్రభుత్వం అనుమతించడం వల్లనే ఈ మొత్తం రు. 37 75 లక్షలకు పెరిగింది మొత్తం 16 400 టన్నుల సిమెంటు, 296 టన్నుల ఉక్కు వినియోగించబడింది.

ఈ పని నిర్మాణ కార్యక్రమంలో శ్రీ శీలం వీరరాఘవయ్యగార్ని కంట్రాక్టుదారుగా ప్రభుత్వము నిర్ణయించింది వారు ఈపనిని నిర్ణీత సమయంలో పూర్తి చేయడమేగాక కష్టనష్టములకు గురై ప్రభుత్వముతో సహకరించి దివిసీమ ప్రజలకు చాలా గ్రామ పడిరి.

ఆర్థికంగా వెనుకబడిన జనహీన వర్గాల వారైన దివిసీమ ప్రజలకు ఈ పథకం ఒక వరప్రసాదం.

శ్రీ ఎల్. పురుషోత్తమరావు
అసిస్టెంటు ఇంజనీరు క్యాంప్‌బెల్ అక్విడక్టు సర్-డివిజన్ పులిగడ్డ

ఈ స్కీమును నిర్వహించిన ఇంజనీర్లు & కాంట్రాక్టర్లు

సూపరింటెండెంటు ఇంజనీర్లు	: శ్రీ ఎన్. కె. ఎస్ హుస్సేన్ బి ఇ;ఎ ఎమ్ ఐ.ఇ. [30-6-1976 వరకు]
"	శ్రీ సి. ఆర్. ఎమ్. పట్నాయక్, బి. ఇ. [1-7-1976 నుండి]
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	: శ్రీ ఎమ్ వెంకట రమణయ్య
అసిస్టెంటు ఇంజనీరు	: శ్రీ ఎల్ పురుషోత్తమరావు బి ఇ ఎమ్ ఐ ఇ.
సెక్షన్ అధికారులు	: శ్రీ ఐ వి. రావు శ్రీ వి. సుందరరావు
కంట్రాక్టరు	: శ్రీ ఎస్. వీరరాఘవయ్య

ఆనంద్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసు అధికారుల వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 7

తనకు అందిన మొత్తం సమాచారాన్ని బట్టి శ్రీ సంజయ్‌గాంధీ మామ శ్రీ దేజేంద్ర సింగ్ ఆనంద్ ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలుస్తున్నదని పోలీసులు నేడిక్కడ తెలియజేశారు.

పోలీసు ఐ జి భవానీ మాలి పోస్టు డి ఐ జి శ్రీ జి. ఎస్. మండేర్ లు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ ఆనంద్ హత్య చేయబడ్డాడని భావించేందుకు ఏలాంటి ఆధారాలు లభించ లేదని తెలిపారు.

డ్రైవర్ అరెస్టు

అయితే ఆత్మ హత్యకు ఉపయోగించిన పిస్టల్ లేదా రివాల్వర్ ఇంతవరకు లభించ లేదని చెప్పారు. శవమున్న ప్రాంతం నుండి ఆయుధాన్ని తొలగించి వుండవచ్చు నన్న అనుమానంతో శ్రీ ఆనంద్ డ్రైవర్ గుర్దుదేవ్‌సింగ్‌ను నేటి మధ్యాహ్నం అరెస్టు చేసినట్లు తెలిపారు.

పరిశోధన ఇంకా కొనసాగుతున్నందున ఈ విషయంపై నిర్దిష్టంగా ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని వారు తెలిపారు. ఎందుచేతనంటే ఆయుధం ఇంకా లభించక పోవడం. డ్రైవర్‌ను విచారించవలసివుందని తెలిపారు. ఆనంద్‌జూన్ 2 వ తేదీన తన ఇంటికి రాకపోయేటప్పటికి ఆయన కుటుంబ సభ్యులే డ్రైవర్‌కు ఆయనను వెదికేందుకు పంపారు.

సంజయ్ వ్యథ భరించరానిది

జూన్ 4 వ తేదీ ఉదయం 7.30 గంటలకు అంతకుముందు ఫోన్ చేశాడని శ్రీ భవానీ మాలి తెలిపారు. అంతకు అర్థగంటముందే అంటే ఉదయం 7 గంటలకు శ్రీ సంజయ్ గాంధీ తనకు ఫోన్ చేసి తన మామ మృత దేహం పంజాబ్‌లోని అయన వ్యవసాయం మంగూర్‌లో కనుగొనబడిందని తెలిపారని అన్నారు.

వెంటనే ఆ విషయంపై పోలీసు అధికారులతో సంప్రదించాడానని చెప్పాడు.

మొదట శ్రీ సంజయ్‌గాంధీ ఫోన్ చేసినప్పటికీ, మొదటి సమాచారానికి సంబంధించిన వివరాలతో శ్రీ సంజయ్‌గాంధీ పేరు ఎందుకు లేదని ప్రశ్నించగా ఎస్. బి ఆర్ రికార్డు చేసే అధికారిని తాను కాదని ఆయన అన్నారు.

ఆ ప్రాంతపు పోలీసు స్టేషన్‌వారు ఎఫ్. ఐ. ఆర్. రికార్డు చేసుకోవలసి వుందని అన్నారు. అగంతకుడెవరో ఫోన్ చేయగా పోలీసులు వెళ్ళి ఆయన మృతదేహాన్ని కనుగొన్నారు.

అయితే సైనిక అధికారిగా శ్రీ ఆనంద్ లైసెన్సు లేకుండా ఆయుధాన్ని కలిగివుండ వచ్చునని, అయితే అటువంటి పరిస్థితిలో ఆయన సాధారణంగా యూనిట్ కమాండెంట్‌కు తెలియజేసి వుండాలని అన్నారు.

మృతదేహంపట్ల కనిపించిన వ్రణాలను గురించి ప్రశ్నించగా ఇండియా టుడే, ఇండియా టుడే, ఎప్రిల్ 26 వ తేదీ పత్రిక ఒకటి, ఎప్రిల్ 13 వ తేదీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లు వున్నాయని అన్నారు. ఎక్స్‌ప్రెస్‌లో సంజయ్‌గాంధీ జిప్సీలార్, వి. ఎ కుక్కల పోటీ జరుపుతున్నాయని తెలిపారు వారిని గురించి కాంగ్రెస్ కార్యవర్గంలో జరిగిన తప్పు కాంగ్రెసు నుండి జిప్సీలారి బహిష్కరిణ సందర్భంగా ఆ పోటీలు ప్రచురించబడ్డాయని తెలిపారు.

మృతదేహం సమీపంలో లభించిన గిట్టి అట్టపెట్టెలు ప్రేమముద్రల పిపణాలు వగైరా లభించినదాంట్లో బట్టలైన వస్తువులు తీసుకొని వెళ్ళి వుండవచ్చునా తెలుసుకున్నారని అన్నారు అట్టపెట్టెపై "తోషిబా" అని గుర్తు వుందని చెప్పారు.

జూన్ రెండవ తేదీన ఆనంద్ పొలంలో పనిచేసే శ్రీ ప్యారేలాల్ అట్టపెట్టెను ఆనంద్ తీసుకొని వెళుతుండగా చూశానని అన్నారు.

"పోలీసులు ఆనంద్" కంపనీ డైరెక్టర్లలో ఆనంద్ ఒకరని చెప్పారు.

కహిబారి రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య 77

గౌహతి, జూన్ 7

అస్సాంలో కహిబారి వద్ద మే 30 న రైలు ప్రమాదంలో నదిలో మునిగిపోయిన ప్రయాణీకుల శవాలు వరో ఎనిమిది నేడు దొరకడంతో మృతుల సంఖ్య 77 కు పెరిగింది.

ఈ శవాలు కుళ్ళిపోయి వున్నాయి. ఇంతవరకూ 26 మృత దేహాలను గుర్తించడం జరిగిందని ఉత్తర సరిహద్దు రైల్వే ప్రతినిధి చెప్పారు.

ప్రమాదంలో మరో 105 మంది గాయపడ్డారు, 17 మంది తీవ్రంగా క్షతగాత్రులయ్యారు. పొంగి పొరుతున్న వేగ నదిలో శేక్‌పూర్ ఎక్స్‌ప్రెస్ మునిగిపోయి ఈ ప్రమాదం జరిగింది.

కాంగ్రెసు పార్టీపట్ల ప్రజల వైఖరి మారుస్తుంది శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

తిరువల్లేరి, జూన్ 7

నిర్దిష్ట విధానాలు కార్యక్రమాలు వాటిని అమలుచేయగల కిట్టున్న కాంగ్రెస్ పార్టీమాత్రమే దేశ ప్రయోజనాలను రక్షించి ప్రజలకు మేలు చేయగలదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెసువల్ల ప్రజల పై బలిగా హ్యాణియమైన మార్పు వచ్చిందని అన్నారు. ఇటీవల ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల పర్యటన సందర్భంగా ఈ విషయం తనకు కొట్టవచ్చినట్లు కనిపించిందని అన్నారు.

స్వాతంత్ర్య పోరాటంలో గణనీయమైన పాత్రను నిర్వహించి, దాయకత్వాన్ని వహించిన తమిళనాడు డి. యం. కె. పరిపాలనలో ఎలాంటి పురోగతి సాధించలేదని అన్నారు.

జాతీయ ప్రధాన ప్రవాహంలో తమిళనాడు తిరిగి కలవాలంటే కాంగ్రెసు రాష్ట్ర ప్రజలు గెలిపించాలని అన్నారు. జనతాపార్టీ ఇంకా ఒక పార్టీ కాదని అన్నారు.

విభిన్న సిద్ధాంతాలు. కార్యక్రమాలు గల శక్తులతో కూడిన కలగూరగంప మాత్రమేనని ఆయన అన్నారు జనతాపార్టీ సామాజిక, ఆర్థిక విధానాలను గురించి ఎవరికీ తెలియదని అన్నారు.

బలహీనవర్గాలు ముఖ్యంగా హరిజనులు, గిరిజనులపై అనేక అత్యాచారాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో వారికి ఇచ్చిన భూములను తిరిగి భూస్వాములు లాగివేసుకుంటున్నారని చెప్పారు.

అన్నా డి.ఎం.కె. పై విమర్శ

కేంద్రంలో జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా డి.ఎం.కె. రంగులు మార్చటాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. తరచుగా రంగులుమార్చే ఇటువంటి వ్యక్తికి రాష్ట్ర ప్రజలు అధికారాన్ని ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు.

డి ఎం. కె విషయాన్ని ప్రస్తావిస్తూ లోక్‌సభ ఎన్నికల్లో ఏకపక్షంగా అడ్డగింపబడ్డ గత కాంగ్రెసుసభ ఎన్నికల్లో ఆ పార్టీకి పడుతుందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని అన్నారు.

విజయవాడ బ్యాంక్ ఉద్యోగుల ప్రదర్శన

విజయవాడ, జూన్ 7

ఇండియన్ బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీ కె. యస్. కాశీనాథన్ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా విజయవాడ బ్యాంకు ఉద్యోగులు రీజినల్ మేనేజరి కార్యాలయం ముందు నిన్న సాయంత్రం ప్రదర్శన జరిపారు.

కార్మిక వ్యతిరేక విధానాలను కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ బ్యాంకు ఉద్యోగులు నినాదాలు యిచ్చారు. విజయవాడ బ్యాంక్ ఎంప్లాయీస్ సంఘం కార్యదర్శి శ్రీ వి వెంకటేశ్వరరావు నాయకత్వంతో ఇండియన్ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ యం. యస్. ప్రకాశరావు అధ్యక్షతన యీ ప్రదర్శనలు జరిగాయి.

విశాలాంధ్రలో తాత్కాలిక భృతి అమలు

విజయవాడ, జూన్ 7

విశాలాంధ్ర దిన పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయులు, పాత్రికేయేతర సిబ్బందికి ఆయా వేతన సంఘాలు ప్రకటించిన తాత్కాలిక భృతిని 1 4-1977 నుండి అమలు జరపవలసిన విశాలాంధ్ర విస్తరణ సమితి నిర్ణయించింది.

నేడు విశాలాంధ్ర కార్యాలయంలో జరిగిన అనలర్ జాడీ సమావేశములో విశాలాంధ్ర విస్తరణ సమితి చైర్మన్ శ్రీ నల్లమల గిరిప్రసాదరావు ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ నిర్ణయం వలన జర్నలిస్టులకు నెలకు రు. 104 లు. ఇతర సిబ్బందికి నెలకు రు. 50 లు అదనంగా లభిస్తుంది.

విజయవాడ నుండి వెలువడుతున్న దిన పత్రికలలో తాత్కాలిక భృతిని అమలు జరిపిన మొట్ట మొదటి దిన పత్రిక విశాలాంధ్ర.

అణ్వాయుధ నిరోధక ఒప్పందంపై సంతకంపట్ల భారత్ వైఖరి

లండన్ పత్రికాగోష్ఠిలో ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ వివరణ

లండన్, జూన్ 7

అణ్వాయుధాలున్న దేశాలు వాటిని వదిలివేయడానికి సిద్ధపడితే అణ్వాయుధ విస్తరణ నిరోధక ఒప్పందంపై సంతకం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేటిరాత్రి ఇక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

"కాని నాకు అది ఉండకూడదని బాగా చెప్పడం దండగ."

"ప్రపంచంలో పరిస్థితులేమైనా సరే" అణ్వాయుధాలుతయారు చేయరాదన్నదేశాల్ విధానమని ఆయన పునరుద్ఘాటించారు.

"యావత్ప్రపంచానికి అది ఉన్నప్పటికీ మాకు అవసరం" అన్నారు.

పత్రికా గోష్ఠిలో ఇదిఅమిన్ క్రూర పాలనుండి నల్ల జాతి ప్రజల పరిస్థితి దారుణమని ఆయన వ్యాఖ్యానించారు.

ఇండియా హౌస్‌లో జరిగిన ప్రపంచ పత్రికా విలేకరులతో వరల్డ్ కప్పులు విజేతలు మాట్లాడారు. ఎన్ని ప్రశ్నలు వేసినా సరే చెప్పదలచుకున్న దానికి మించి మరేమీ బయటపెట్టలేదట.

"మీకింత హాస్యోక్తి ఎలావచ్చింది" అని వారు ప్రశ్నించగా "ఉదిక్తతనుండి స్వేచ్ఛ" వచ్చిందన్నారు ఆయన పత్రికా గోష్ఠి నిర్వహించిన తీరుకు విదేశీ విలేకరులు అభినందించారు.

అంతకు ముందు బ్రిటిష్ ప్రధాని కాలగాన్‌తో ఆయన గంటసేపు చర్చించారు అయితే వివరాలను విలేకరులకు తెలపడానికి విరాకరించారు.

చర్చల స్వభావం విస్తృతంగానైనా తెలపవలసిందా అని ప్రశ్నించగా "విస్తృతంగా లేదు, సంకుచితంగా లేదు" అని సమాధానమిచ్చారు.

అలాగే హెహరాన్‌లో జరిగినప్పుడు ఇరాన్ రాజు షా తో తన చర్చల వివరాలు చెప్పడానికి కూడా తిరస్కరించారు. ప్రేమపూరిత వాతావరణంలో చర్చలు జరిగాయని రెండు దేశాల సంబంధాలు బాగా ఉన్నాయని మాత్రం చెప్పారు.

ఉగాండా పరిస్థితిగురించి సమాధానాలిస్తూ ఉగాండాలో నీడిన ఉంటే అక్కడి సభలు దానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు ఎదేశంలోనైనా సేనల జోక్యం చేసుకునేదిగా" అని మొరార్జీ ప్రశ్నించారు నీడనుక్కడిజరిగినా బకు నిర్బంధం. అంతిమాధికారం దినాకు జోక్యం చేసుకునే హక్కు నివ్వలేదు అన్నారు.

అధ్యక్షుడు అమిన్ కనక లండన్ వస్తే ఆయనను కలుసుకుని తన అభిప్రాయాలు చెప్తానన్నారు.

1962 యుద్ధంలో చైనా ఆక్రమించిన భూభాగాన్ని భారత్ తిరిగి తీసుకుంటుందా? అని ఒక విలేకరి అడిగారు.

"యుద్ధం ప్రకటిస్తే తప్ప మేం ఆ పని చేయలేం. నేను యుద్ధం ప్రారంభించలేదు" అని శ్రీ మొరార్జీ సమాధానమిచ్చారు

బంగ్లాదేశ్‌తో సంబంధాలు "చాలా బాగున్నాయి" అనీ, బంగ్లా అధ్యక్షుడిని రెండు సార్లు కలుసుకున్నానని తెలిపారు.

విదేశాంగ మంత్రి శ్రీ వాజ్‌పాయ్ హైకమిషనర్ శ్రీ కె నటవర్ సింగ్ కార్యదర్శి శ్రీ జగత్ మెహతాలు పత్రికా గోష్ఠిలో పాల్గొన్నారు.

స్వాగతం

రేపు ఇక్కడ ప్రారంభం కానున్న కామన్‌వెల్త్ దేశాల ప్రధానుల సమావేశానికి హాజరయ్యేందుకు ఇక్కడికి వచ్చిన భారత ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌కి హృదయ పూర్వక స్వాగతం యిచ్చారు

హీత్రో విమానాశ్రయంలో శ్రీ దేశాయ్‌కి, ఆయన ప్రతినిధి వర్గానికి విదేశ విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి లార్డ్ కారింగ్‌టన్ భారత హైకమిషనర్ శ్రీ బి. కె నెహ్రూ ప్రభృతులు స్వాగతం చెప్పారు

ఖమ్మంలో ప్రొబేషన్ యస్. ఐ. దురాగతాలపై ప్రజల ఆందోళన

ఖమ్మం జూన్ 8

ఇటీవలనే ఖమ్మంజిల్లాకు బదిలీ అయ్యారు ప్రొబేషనరీ యస్. ఐ. శ్రీ సోమేశ్వరరావు అత్యవసర పరిస్థితి కాలంలోనైనా జరగని దురాగతాలు జరుపుతున్నందున ఉన్నతాధికారులు తక్షణ చర్యలు గైకొనాలని ప్రజలు ఆందోళనగావిస్తున్నారు.

జగన్మోహనరావు వచ్చినప్పటి నుండి ప్రజలపైన దౌర్జన్యాలు గావించడం, పోలీసు స్టేషన్‌లో బందించి చిత్రహింసలు పెట్టడం. రిక్షా కార్మికులను బెదిరించడంతో పాటుగా పట్టణంలో వ్యభిచార గృహాలను, ప్రోత్సహిస్తూ వారిపట్ల దుర్మార్గ వర్తనాలు చేసుకోవడం పరిపాటైపోయింది.

ఎవరినిబడితే వారిని పట్టుకొని "అరేయ్ "ఒరేయ్ "లంజాకొడకా" అని సిదంగా తిట్టడంతోపాటుగా తన ఉద్యోగ విధినిమాడ్చి నెరవేర్చకుండా మితిమీరి ప్రవర్తిస్తున్నారు. మందుచెందలో రిక్షా కార్మికుడు ఎక్కడైనా బజారులో రిక్షాను ఆపుకొని మంచివిత్తు త్రాగడానికి వెళితే రిక్షాలోవున్న సీట్లను తీసుకెళ్ళి పోలీసు స్టేషనులో పెట్టడం, వారిని బెదిరించడం వీరికి పరిపాటైపోయింది. ఎవరైనా వల్లెపాంత ప్రజలు పట్టణానికివచ్చి నిజమా చూచి వెళుతున్న వారందరిని చిత్రహింసా రహితంగా తిన కొట్టి పోలీసు స్టేషన్‌లో బందించడం జరుగుతున్నది.

గత సంవత్సరన్నర కాలంలో ఇట్టి కార్యకలాపాలు పోయిన వ్యవహార గృహాలు, జూదశాలలు ప్రొబేషన్ యస్. ఐ పదినవ్వటినుండి బాహాటంగా కొనసాగుతున్నవి.

యువకుని చిత్రహింస

గత నెల 30 తేదీన బజారులో జరిగిన ఒక చిన్న తగాదాను పురస్కరించుకొని దీనికి సంబంధించినవారు పున్నారావే కాక ఖమ్మంలో ప్రొబేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ 31 తేదీ ఉదయమే హటాహటిగా జీపుపైన జిల్లా కమ్యూనిస్టు సమితి ఆఫీసు "మార్క్సు భవన్" వద్దకు రాగానే పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. సంగయ్య పరిస్థితిని తెలుసుకొని మరునాడే సంబంధం వున్నదని చెపుతున్నవారిని పోలీసు స్టేషనకు వెంటపెట్టుకుని పోయారు.

తన పైన కొంత మంది వ్యక్తులు దాడి చేశారని శ్రీ యస్. సర్వయ్య అనే యువకుడు పెట్టుకున్న దరఖాస్తును కూడా తీసుకోనకుండా సర్వయ్యకోపాటుగా పట్టణ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్. వెంకటేశ్వరరావు శ్రీ మహమ్మద్ అజీజ్ శ్రీ డి. బాలకృష్ణలను అరెస్టుచేసి అరోజంతా కస్టడీలో వుంచారు. భగ్గునమండుతున్న సింగల్ పైట్‌కు సిద్ధమంట

పోలీసు స్టేషనలో బందించి వుంచిన శ్రీ మహమ్మద్ అజీజ్‌కు రూళ్ళకర్రతో బాధపడేట్లుగా కొట్టి. బూటుకాళ్ళతో తొక్కి "లంజాకొడుకా" నీకు కండలువున్నాయి యిరా" అని బూతులు తిడుతూ నీకో నెను పిండర్ పైటికి సిద్ధంగా వున్నామురా! అని తన చొక్కాను విప్పి "పైలవాన్"గా తయారైనాడు సదినవి కట్టుతో చిత్రహింసలకు గురైన యువకులు కిమ్మనకుండా పోలీసు స్టేషనలో దాహంతో అలాగే పడివున్నారు.

"వరంగల్ దాదా"

అసు వరంగల్‌లో గొప్ప దాదానని, నా పేరు వినితే ప్రజలందరికు "హడల్" అని కొడాలంటే వరంగల్ వెళ్ళి తెలుసుకోవమని, కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు పోతే, మిమ్మల్ను బాంధు రక్షిస్తారురా! అనీసులో జొనపడినట్టుకుంటే మీకు దిక్కివ్వరురా అంటూ తన ఇష్టమొచ్చినట్టుగా కొట్టాడు.

తెల్లవారి ఒకటో తేదీనాడు మధ్యాహ్నం పీడింపబడి కొట్టుకు వచ్చింది జాగీసుపైకం దొరక్కుండా చేయాలని ప్రయత్నించాడు. అంతవరకు కేసును గురించి కొట్టుకు యస్. ఐ. ఆర్. అయినా రాకుండా తారుమారుచేసి రిమాండుకు పంపడంపైనా న్యాయాధికారి ఆశ్చర్యపోయి వీరందరిని విడుదల చేశారు.

మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు.

రాత్రి పోలీసు స్టేషనలో తనను సబ్‌ఇన్‌స్పెక్టర్ చిత్రహింసలు పెట్టి కొట్టిన దెబ్బలను శ్రీ మహమ్మద్ అజీజ్ మేజిస్ట్రేట్‌కు చూపించి ఫిర్యాదు చేయగా వెంటనే ఇంజన్నిక్కోర్టుద్వారా స్థానిక ఆస్పత్రికి పంపించారు.

డి. యస్. పి. కి చెప్పడం నేరమట

వీరిపైన పోలీసు ప్రొబేషన్ సబ్‌ఇన్‌స్పెక్టరు జరిపిన అమానుషత్వాన్ని గురించి జిల్లాకమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీవిజ్జాల నాగేశ్వరరావు డి యస్. పి. శ్రీ సారిమన్ రాజుకు టెలిఫోన్ ద్వారా వివరించి దెబ్బలు తగిలిన వారిని అయనవద్దకు పంపారు. డి యస్ పి. యువకులకి తగిలిన దెబ్బలను చూచి జరిగిన విధానాన్ని తెలుసుకున్నారని పోలీసు స్టేషనకు వెంటపెట్టుకుని పోయారు.

తన పైన కొంత మంది వ్యక్తులు దాడి చేశారని శ్రీ యస్. సర్వయ్య అనే యువకుడు పెట్టుకున్న దరఖాస్తును కూడా తీసుకోనకుండా సర్వయ్యకోపాటుగా పట్టణ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్. వెంకటేశ్వరరావు శ్రీ మహమ్మద్ అజీజ్ శ్రీ డి. బాలకృష్ణలను అరెస్టుచేసి అరోజంతా కస్టడీలో వుంచారు. భగ్గునమండుతున్న

క్రీడారంగం

విశాలాంధ్ర రజతోత్సవాల సందర్భంగా ఆటల పోటీలు

విజయవాడ జూన్ 7

విశాలాంధ్ర దినపత్రిక రజతోత్సవాల సందర్భంగా జూన్ 19-21 తేదీలలో యువకులకు ఆటల పోటీలు జరుగుతాయి.

ఈ పోటీలలో వివిధ పాఠశాలలు, కళాశాలలు క్రీడాసంస్థలు, సాంస్కృతిక సంస్థలతపుగా లేక వ్యక్తిగతంగా పాల్గొనవచ్చును.

పురుషుల విభాగంలో కబడ్డీ వాలీబాల్, బాల్ బాడ్మింటన్ షెటిల్ షటిల్ బాడ్మింటన్ డబుల్స్ 5000 మీటర్లు 10,000 మీటర్లు పరుగు పందెం, 20 కిలో మీటర్ల పై కిరీ రేసులజరుగుతాయి.

మహిళల విభాగంలో షటిల్ బాడ్మింటన్, రింగ్ టెన్నికాయిట్, త్రోబాల్ పోటీలు జరుగుతాయి

ఈపోటీలలో పాల్గొనదలచినవారు ఎంట్రీలను జూన్ 15 వ తేదీలోగా యీ క్రింది చిరునామాతో పాటు శ్రీ పి. బాబూరావు, స్పోర్ట్స్ కమిటీ కన్వీనరు విశాలాంధ్ర, విజయవాడ 520004 చిరునామాకు పంపించాలి.

పోటీలలో పాల్గొనేవారు ప్రయాణ, భోజన సౌకర్యాలు వారికి వారే సమకూర్చుకోవాలి ముందుగా తెలియజేస్తే వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుంది.

ప్రవేశ రుసుం వివరాలు:

పురుషుల కబడ్డీ రు 5 లు వాలీబాల్ రు. 5 లు, బ్యాడ్మింటన్ (సింగిల్స్) రు. 5 షటిల్ బ్యాడ్మింటన్ (డబుల్స్) రు. 2 లు, పరుగుపందెం రు. 1, 5 వేల మీటర్లు పరుగు పందెం రు. 1, 10 వేల మీటర్ల పరుగు పందెం రు. 1.

మహిళల షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ రు. 2 లు, రింగ్ టెన్నికాయిట్ డబుల్స్ రు 2 త్రోబాల్ రు 2 లు.

అన్ని విషయాలకు మా రోటిల నిర్వహణ కమిటీదే తుదినిర్ణయంగా వుంటుంది.

బలహీన వర్గాలకు రుణాల పంపిణీ

పెద్దాపురం జూన్ 6

పెద్దాపురం పంచాయితీ సమితిలో వి కట్టమూరు గ్రామంలో చేనేత కార్మికులు 28 మందికి ఒక్కొక్కరికి రు. 300 లు చొప్పున, 43 మంది రిక్షాలకు ఒక్కొక్కరికి రు. 350 లు చొప్పున పెద్దాపురం వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు మొత్తం రు. 23450 లను మంజూరుచేసింది

పంచాయితీ సమితి స్పెషల్ ఆఫీసర్ (ఈ నెల 26 న తిరుమూరుగ్రామంలో చేనేత కార్మికులకు 40 వ నంబరు నూలు పోగులు, రంగులు ఇస్త్రీ పెట్టెలు, ఇత్తడి దేకిలాలను అందజేశారు.

ఈసందర్భంగా జరిగిన సభకు ఆర్. డి ఓ. శ్రీ యం. శ్రీరామమూర్తి అధ్యక్షతవహించారు వి. డి ఓ. శ్రీ కె. రాధాకృష్ణమూర్తి, వ్యవసాయాభివృద్ధి బ్యాంకు మేనేజర్ శ్రీ సుబ్రహ్మణ్యం, జాయింట్ డైరక్టర్ శ్రీ ఎ. భూషణం, సర్పంచ్ శ్రీ యస్. కామేశ్వరరావులు ప్రసంగించారు

తొలుత శ్రీ ఎ, సత్తిరాజు స్వాగతం పలికారు.

గోలింద్రాలలో పంచాయతీ కార్యాలయం

ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకా గోలింద్రాల గ్రామంలో గ్రామపంచాయతీ విధులతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనమునకు గత నెల 27 న జిల్లాకలెక్టరు శ్రీ యస్. వెంకట్రాం రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ బోడెంపూడి రామకోటేశ్వరరావు స్వాగతవాక్యం సమర్పిస్తూ యిక్కడ త్రాగు నీరు, యిళ్ళస్థలాలకు, రోడ్డు పొడగింపుకి యివ్వబడినట్టు తెలిపారు. కలెక్టరు అదేశానుసారం సమితి స్పెషల్ ఆఫీసరు శ్రీ పి. యల్. నరసింహారావు, తహసీల్దారు శ్రీ డి. వి. కృష్ణ వెంటనే వారి సమస్యలను పరిష్కరించగలమని తెలిపారు. పంచాయితీ విస్తరణాధికారి శ్రీ పేట అదనపు వందనసమర్పణ చేశారు.

అద్దంకిలో సమాచార కేంద్రము

అద్దంకి, జూన్ 3

అద్దంకి తాలూకా కేంద్రములో సమాచార, పౌర సంబంధాల కార్యాలయము రేడియో మానిటరింగ్ కార్యాలయము శ్రీ గుంటూరు హనుమంతరావు మేడపై అంతస్థులో (ఆంధ్రబ్యాంకు) పైన నెలకొల్పారు.

తాలూకా సమాచార కేంద్రంకూడా పైఅంతస్థులోనే ఏర్పాటుచేయబడినది. తాలూకా సమాచారము, తాలూకాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమ వివరాలు దిన వార, వక్ష, మాస పత్రికలు (ఇంగ్లీషు, తెలుగు) సమాచార కేంద్రమునకు తెప్పించ బడుతున్నవి. లైబ్రరీ పుస్తకములు అప్పటికప్పుడు పుకొనుటకు ఏర్పాటు చేయబడినది. తాలూకాలో పంచాయితీ రేడియోలు, పని చేయకపోయినా, ట్రాన్సిస్టర్ బ్యాటరీలు, అయిపోయినా పై కార్యాలయమునకు తెలియ పరచవలసిన అద్దంకి తాలూకా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు ఒక ప్రకటనలో కోరారు.

వంగళిగిరి నీటి ఎద్దడి ప్రాంతాలకు పైప్‌లైనులు

జయప్రదంగా ముగిసిన నిరాహార దీక్షలు

మంగళగిరి జూన్ 7

ఇక్కడ మంచినీటి కొరత ప్రాంతాల్లో పైపులైనులు వేయాలని కమ్యూనిస్టుపార్టీ యువజన సమాఖ్య, చేనేత కార్మికసంఘాలు ఐదురోజులుగా సాగించిన నిరాహార దీక్ష జయప్రదమయింది.

నిరాహారవ్రతం పత్తిడికి తలవొగ్గిన పి. డబ్ల్యు డి. అధికారులు రెండు రోజుల క్రితం లారీలతో పైపులు తెప్పించారు. తొలిజు మధ్యాహ్నం పైపులువేసి పని మొదలయిన తర్వాత దీక్ష విరమించారు.

వీటిని ఇంకా పంపిణీ చేయలేదు. తాలూకా సమాచారము, తాలూకాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమ వివరాలు దిన వార, వక్ష, మాస పత్రికలు (ఇంగ్లీషు, తెలుగు) సమాచార కేంద్రమునకు తెప్పించ బడుతున్నవి. లైబ్రరీ పుస్తకములు అప్పటికప్పుడు పుకొనుటకు ఏర్పాటు చేయబడినది. తాలూకాలో పంచాయితీ రేడియోలు, పని చేయకపోయినా, ట్రాన్సిస్టర్ బ్యాటరీలు, అయిపోయినా పై కార్యాలయమునకు తెలియ పరచవలసిని అద్దంకి తాలూకా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు ఒక ప్రకటనలో కోరారు.

పండితాపురంలో ప్రసూతి ఉపకేంద్రం

ఇల్లెందు జూన్ 3

ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకా పండితాపురం గ్రామంలో రాష్ట్ర ఆరోగ్యశాఖవారిచే రు. 27 వేల అప్పుతో నిర్మించబడిన ప్రసూతి ఉప కేంద్రమునకు జిల్లా కలెక్టరు శ్రీ యస్. వెంకట్రెడ్డి గత నెల 27 వ ప్రారంభోత్సవం చేశారు.

పాక్ ప్రతిపక్షాలతో భుట్టో చర్చల్లో పురోగతి

సైనిక శాసనం ఎత్తివేయటానికి ప్రభుత్వ అంగీకారం

రావల్పిండి, జూన్ 7

పాకిస్తాన్‌లోని మూడు ప్రధాన వర్గాలతో సైనిక శాసనాన్ని ఎత్తివేయనున్నట్లు పాక్ ప్రభుత్వం నేడు ప్రకటించింది. దేశంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభంపై ప్రతిపక్షాలతో ప్రధాని భుట్టో నేడు జరిపిన చర్చలలో పురోగతిసాధించబడినట్లు తెలుస్తున్నది.

మూడవదఫా చర్చల అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో లాహోర్ కరాచి, హైదరాబాద్‌లలో సైనిక శాసనాన్ని వెంటనే ఎత్తివేస్తామని ప్రభుత్వం తెలియజేసింది.

ఏడు వారాల క్రితం మూడు నగరాలలో సైనిక శాసనం విధించబడింది. పాక్ జాతీయ ప్రతిపక్ష సంఘటనతో చర్చలలో నిర్దిష్టంగా పురోగతి సాధించ బడినందున సైనిక శాసనాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

250 నుండి 400 మంది ప్రాణాలు కోల్పోవటానికి దారితీసిన హింసాయుత చర్యలను, సంక్షోభాన్ని పరిష్కరించటానికి పాక్ ప్రభుత్వం నిన్నటి సమావేశంలో పరిపాలించిన రెండు సూత్రాలలో ఒక దానిపై మొగ్గుచూపించటానికి అంగీకారానికి వచ్చింది. దుకు రెండు పక్షాలు సన్నిహిత మయ్యాయని సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

సంయుక్త ఉపసంఘం

కుదరవచ్చునని భావిస్తున్న ఒప్పందం వివరాలను రూపొందించటానికి నేటి సమావేశంలో సంయుక్త ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటన తెలిపింది. తిరిగి గురువారంనాడు రెండు పక్షాల మధ్య చర్చలు జరుగుతాయి.

సంప్రదింపుల వివరాలను తెలియ జేయటానికి రెండు పక్షాలు తిరస్కరిస్తున్నప్పటికీ ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు సూత్రాలలో జాతీయ అసెంబ్లీకి తిరిగి ఎన్నికలు జరపాలన్న ప్రతిపక్షాల డిమాండ్ అంగీకరించబడినట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఒక రాజీ సూత్రం ప్రకారం ప్రస్తుతం ఎన్నికైన అభ్యర్థులతోనే తిరిగి జాతీయ అసెంబ్లీ ఏర్పడి భవిష్యత్‌లో ఎన్నికలు జరపాలని సూచించబడినట్లు ఈ వర్గాల కథనం. రెండో సూత్రం ప్రకారం కొద్ది కాలం పోయిన తరువాత ఎన్నికలు జరపాలని సూచించబడింది.

భుట్టో రాజీనామాకు ప్రతిపక్షాలు పట్టుబట్టటం లేదని ఈవర్గాలు తెలిపాయి. సహేతుకమైన కాలవ్యవధిలో సక్రమంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరిపేందుకు అంగీకారానికి వచ్చినట్లు ప్రతిపక్షాలు సంతృప్తి చెందవచ్చునని తెలిపాయి.

జరుపబోయే ఎన్నికలను పైన్యం, న్యాయ వ్యవస్థ పర్యవేక్షించేందుకు ప్రభుత్వం అంగీకరించినట్లు ఈ వర్గాలు తెలిపాయి.

సిద్ధిపేట కళాశాల విద్యార్థుల ఆదర్శం

హైదరాబాద్, జూన్ 8

సిద్

మిగులు భూమిలో 232026 ఎకరాలు ప్రభుత్వ స్వాధీనం

రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జూన్ 7

మూ గట్టక వరిమితి చట్టం క్రింద ఇప్పటివరకు లభించిన మాగాణి 92,119 ఎకరాలలో 10 280 ఎకరాలనూ, మెట్ట 12 88 937 ఎకరాల్లో 2 21.740 ఎకరాలనూ మాత్రమే ప్రభుత్వం స్వాధీన పరచుకున్నది.

నలిగాయంలో వత్రికా విలేకరులకు రెవెన్యూ మంత్రి శ్రీ ఏ. నరసారెడ్డి వివరాలను తెలియజేస్తూ ఇంకా వరిశీలన పూర్తి కాని, మిగులు భూమి కలిగిన 19 164 దిక్కలేనన్నను మరో రు మాసాలలోగా పరిష్కరించాలని జిల్లా అధికార్లను ఆదేశించినట్లు తెలిపారు

స్వాధీన పరచుకున్న భూముల్లో 6,380 ఎకరాల మాగాణి. లక్ష నర్నాలుగువేల ఎకరాల మెట్టను భూమిలేని పేదలకు పంపిణీ చేసినట్లు చెప్పారు.

మిగులుగా కలిగిన భూములను ప్రభుత్వానికి స్వాధీన పరచకుండా కొందరు భూస్వాములు కోర్టులకెక్కిన పరిణామంగా 60205 ఎకరాల మాగాణి, 7,67,569 ఎకరాల మెట్ట అనరిష్కృతంగా వున్నాయని అన్నారు.

మిగులుగా ప్రకటించి బదిన భూముల్లో కోర్టు వివాదాలకు వెళ్ళిన అత్యధిక మాగాణి గల జిల్లా పశ్చిమ గోదావరి. ఈ జిల్లాలో వివాదంలో వున్న భూమి 15.980 ఎకరాలు.

అతి తక్కువ జిల్లా హైదరాబాదులో 20 ఎకరాలు మాత్రమే.

అలాగే మెట్ట భూమి మహబూబ్‌నగర్ జిల్లాలో లక్ష యాభై వేల ఎకరాలు. అతి తక్కువ జిల్లా గుంటూరు. 2 623 ఎకరాలు కోర్టు వివాదాలకు గురైవుంది.

అన్ని జిల్లాలకు శిస్తు రెమిషన్ వర్తిస్తుంది

శ్రీ నరసారెడ్డి వెల్లడి

హైదరాబాదు. జూన్ 7

తుఫాన్‌కు గురైన అన్ని జిల్లాలకు ఇటీవల ప్రకటించిన శిస్తు రెమిషన్ వర్తిస్తుందని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ ఏ. నరసారెడ్డి తెలియ చేశారు.

గోదావరి, కృష్ణా జిల్లాలకు వర్యటన సందర్భంగా మంత్రి ఈనెల 2 వ తేదీ చేసిన ప్రకటన పట్ల గుంటూరు, ప్రకాశం నెల్లూరు జిల్లాలకు ఈ రెమిషన్ వర్తించదేమోనన్న అనుమానాన్ని కొందరు వెలిబుచ్చుతున్నారని వ్రతిపక్ష నాయకులు శ్రీ వేముల వర్లి శ్రీకృష్ణ మంత్రి దృష్టికి తీసుకు వచ్చినవుడు ఆయన పై విధంగా తెలిపారు.

తుపానుకు గురైన జిల్లాలకు, పూర్తిగా నష్టపోయినవోట పూర్తిగాను, పగ దెబ్బ తిన్న ప్రాంతంలో సగం శిస్తు రెమిషన్ ప్రభుత్వం ప్రకటించిందని మంత్రి తెలిపారని శ్రీ శ్రీకృష్ణ అన్నారు.

ఈ వద్దతినే అమలుపరించాల్సిందిగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలిచ్చామని. జూలైలోపల్లో నష్టం నంభవించిన ప్రాంతాలలోవారు శిస్తు రెమిషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని శ్రీ శ్రీకృష్ణ పేర్కొన్నారు.

మణిపూర్‌లో జనతా ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశాలు

ఇంఫాల్, జూన్ 7

ప్రస్తుతం రాష్ట్రపతి పాలన క్రింద వున్న మణిపూర్‌లో జనతా ప్రభుత్వంఏర్పాటుకు అవకాశాలు మెరుగయ్యాయి ప్రస్తుతం సస్పెండ్ చేయబడిన 60 మంది సభ్యులుగల శాసనసభలో జనతాపార్టీ వర్యత్నం 33 కు చేరుకోవడంతో ఆ అవకాశాలు మెరుగయ్యాయి

పార్టీ వర్యత్నాలనైతే మరో ముగ్గురు చేసిన దుర్భాషణలను పార్టీ అధిష్ఠానవర్గానికి సంవరం జరుగుతుంది పై పరిణామాలపై రాష్ట్ర కమిటీ రెండు రోజుల సమావేశంలో విన్న పాయంత్రంవరకు తీవ్రంగా చర్చలు కొనసాగాయి.

రేపు తిరిగి జరగనున్న సమావేశం, జనతాపార్టీలో విలీనం కావాలని నిర్ణయించుకున్న మణిపూర్ పీపుల్స్ పార్టీకి చెందిన మరో నలుగురు లెజిస్లేటర్ల దరఖాస్తులను పరిశీలిస్తుంది.

ఎక్కువ మందికి ఉపాధి కల్పనా ఎగుమతి పథకాలు

శ్రీ ధారియా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 7

ఎక్కువమంది కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా ఎగుమతి అభివృద్ధి పథకాలు చేపట్టడం జరుగుతుందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మోహన్ ధారియా నేడిక్కడ ప్రకటించారు.

పెరుగుతున్న దిగుమతి బిల్లులను ఎదుర్కొనేందుకు ఎక్కువ ఆదాయం వచ్చేవారు ఉపయోగించే వస్తువుల ఉత్పత్తిని తక్కువ ఆదాయం గలవారు ఉపయోగించే వస్తువుల ఉత్పత్తి కొరకు కొంత తగ్గించవలసి వుంటుందన్నారు.

ఇక్కడ వంజాబ్ హర్యానా వాణిజ్య, పారిశ్రామిక మండలి వార్షిక జనరల్ బాడీ సమావేశంలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి విదేశీ నగదుపై ఆధారపడే విధానం పెరిగిపోయిందనీ, "మన దేశం దీన్ని ఇక ఎంత మాత్రం సహించదు" అని అన్నారు.

"ధరల స్థంభనచేయాలన్న పారిశ్రామిక వేత్తల నిర్ణయంపై హర్షం వెలిబుచ్చారు.

ఎక్కువ మంచి ఉద్యోగావకాశాలు కల్పించే ఎగుమతి విధానాన్ని ప్రస్తావిస్తూ నూతన ఆర్థిక విధానం, "అభివృద్ధి ద్వారా ఉద్యోగాలు పెంపు,ఉద్యోగం పెంపు ద్వారా అనే అభివృద్ధి" ప్రాతిపదికపై వుండాలన్నారు.

డిప్యూటీ తహశీల్దార్ మెరాప్

అనంతపురం, జూన్ 7

ఒక గ్రామానికి భూమి పట్టాలు ఇస్తానని చెప్పి మరో గ్రామ వాసులకు పట్టాలిచ్చినందుకుగాను అనంతపురండిప్యూటీ తహశీల్దారును మూడు గంటలపాటు మెరాప్ చేశారు.

శ్రీమతి గాంధీకి భద్రతా ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 7

శ్రీమతి గాంధీ రక్షణకు ప్రభుత్వం తగినవన్ని భద్రతా ఏర్పాట్లను సమకూర్చింది.

శ్రీమతి గాంధీ ప్రధాని పదవినుండి వైదొలగిన బాటి నుండి ఆమె రక్షణకు ఉన్నతస్థాయి భద్రతలకు చెందిన పెద్ద డిటెక్టివ్‌లను నియమించారు. సమర్థవంతమైన, తగినన్ని భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అధికారవర్గాలు సమాచార్ కు తెలిపాయి.

పంజాబ్‌గాంధీ మామ లెఫ్టినెంట్ కర్నల్ టి. యన్. ఆనంద్ విచిత్రమైన పరిస్థితుల్లో మృతిచెందిన అనంతరం శ్రీమతి గాంధీకి అధికారయుతమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్న డిమాండుకు పందించిన ప్రశ్నకు సమాధానంగా ఆ వర్గాలపై వివరాలు తెలిపాయి,

టీచర్ల బదిలీలపై అపసవ్య వైఖరి

టీచర్స్‌యూనియన్ ఖండన

హైదరాబాద్, జూన్ 7

ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే టీచర్లను ఒకేచోట మూడు సంవత్సరాల కంటే ఎక్కువగా పనిచెయ్యనివ్వకుండా వుండటం పంచాయతీరాజ్ క్రింద వున్న పాఠశాలల్లో స్వంత గ్రామాల్లో టీచర్లను పనిచెయ్యనివ్వడానికి అనుమతించకుండా వుండే అపహేతుకమైన కాలం చెల్లిన నిబంధనలకు స్వస్తి చెప్పాలని ప్రభుత్వానికి రాష్ట్ర టీచర్స్ యూనియన్ విజ్ఞప్తి చేసింది.

గత శుక్రవారం శ్రీ శ్యాంసుందరరావు అధ్యక్షతన యూనియన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే టీచర్ల బదిలీల విషయమై ఇటీవల విడుదల చేసిన ఆదేశాలపై కార్యవర్గం అచ్చితమైన నిర్ణయం తీసుకున్నది. ఈ ఆదేశాలను వెంటనే వుపసంహరించు కోవలసిందిగా కార్యవర్గం డిమాండ్ చేసింది.

టీచర్లు స్థానిక సంస్థల క్రింద నడిచే పాఠశాలల్లో స్వంత గ్రామాల్లో పని చేయడాన్ని అనుమతిస్తూ చేసిన ఉత్తరువులను పంచాయతీరాజ్ శాఖ ఇటీవల సస్పెండ్ చేసింది. అయితే గత సంవత్సరం బదిలీల విషయమై జారీ చేసిన ఆదేశాలు మాత్రం ఉపసంహరించబడలేదు.

ఆ ఆదేశాలను ఉపసంహరించి. టీచర్లను తిరిగి తమ తమ స్థానాలకు పంపే బదులుగా ఉత్తర్వులు జారీ చెయ్యాలని కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది

ఏప్రిల్ 7 వ తేదీన టీచర్లు ఎం. ఎల్. సి.తో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాలను అమలు జరపవలసిందిగా అధికార్లకు ఉత్తర్వులు జారీ చెయ్యాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తిమ్మారెడ్డి అంతకు ముందు నివేదిక సమర్పించారు. (వి. వి.)

లాంచి ప్రమాదంలో 200 మంది మృతి?

నానిక్‌గంజ్ సమీపంలో

ఢాకా, జూన్ 7

ఢాకాకు పశ్చిమంగా 60 మైళ్ళ దూరంలోగల నానిక్‌గంజ్ సమీపంలోని జమునా నదిలో ఒక ప్రయాణీకుల మోటారు లాంచి తిల్లి కిందులైన పరిణామంగా మహిళలు పిల్లలతోసహా దాదాపు 200 మంది మరణించి వుంటారని భయపడుతున్నట్లు యిక్కడికి అందిన సమాచారం తెలుపుతోంది.

దాదాపు 5 మృతదేహాలను వెలికి తీయడం జరిగింది

అరిదపూర్ ఢాకా,నాగర్‌బరి(పాబ్నా) కుర్య నడుస్తున్న మరో ప్రయాణీకుల మోటారులాంచి దాదాపు 150 మందిని రక్షించినట్లు ఆ సమాచారం తెలిపింది.

మునిగిపోయిన లాంచి పిల్చింది తప్పిపోయినట్లు అధికార వ్రకటన తెలిపింది

నదీ ప్రవాహం తీవంగా వున్నందున లాంచి స్టీరింగ్ అదుపు తప్పిపోయి నీటిలో మునిగివున్న 'ధారీ' ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన సంభవించింది.

కావలిలో మున్సిపల్ కార్మికుల ప్రదర్శన

కావలి జూన్ 7

తమ డిమాండ్లు వానిన స్థిరీకరించాలని కావలి మున్సిపల్ కార్మికులు నిన్న పట్టణ ప్రధాన వీధులలోంచి ప్రదర్శన జరిపారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, వంచాయతీ వర్కర్లు ఫెడరేషన్ యిచ్చిన పిలుపు మేరకు ప్రదర్శన చేశారు.

ప్రదర్శన అగ్ర భాగాన మహిళా కార్మికులు వెళ్ళారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ కు వద్ద బహిరంగ సభ జరిగింది. పట్టణ మున్సిపల్ వర్కర్లు యూనియన్ అధ్యక్షులు. స్థానిక అడ్వకేట్ శ్రీ వి. వి. నరసింహారావు సభకు అధ్యక్షత వహించారు.

సభలో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఏ హెచ్. వర్యనారాయణ గుప్త, స్థానిక మార్క్సిస్టు పార్టీ నాయకులు, గణపతిరావు, జనతాపార్టీ నాయకులు శ్రీ వెంకటేశ్వర్రావు, స్థానిక షాపు, ఎస్టాబ్లిష్‌మెంట్సు యూనియన్ కార్యదర్శి శ్రీ వి. పాండురంగారావు ఆర్.టి.సి. మజ్దూర్ యూనియన్ నాయకులు శ్రీ వి. శివరామసుబ్బయ్య, జనోపకారి వత్రిక సంపాదకులు శ్రీ షేక్ మస్తాన్, రిక్షా వర్కర్సు యూనియన్ నాయకులు శ్రీ పి. నాగేశ్వరరావు, శ్రీ జి. వి. సుబ్బారావు, తాలూకాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆర్. సుందరరావు, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావు, శ్రీ శేషారెడ్డి ప్రసంగించారు.

కార్మికుల సమస్యలు పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేశారు. (వి.వి.)

జనతా అభ్యర్థులుగా నలుగురు జర్నలిస్టులు

జమ్మూ-కాశ్మీర్‌లో

శ్రీనగర్, జూన్ 7

76 స్థానాలు గల జమ్మూ-కాశ్మీర్ శాసన సభకు పోటీ చేస్తున్న జనతాపార్టీ అభ్యర్థులలో నలుగురు వార్తా పత్రికా సంపాదకులు వున్నారు.

వారిలో కాశ్మీర్ టైమ్స్ సంపాదకుడు శ్రీ వేద బసిన్ (జమ్మూ కంటోన్మెంట్) అయినా ఉర్దూ దినపత్రిక సంపాదకుడు శ్రీ షమీమ్ అహ్మద్ షమీమ్ (సోపియాన్) జమీందార్ ఉర్దూ దినపత్రిక సంపాదకుడు శ్రీ మొహమ్మద్ షఫి వమ్నూనీ, ఇండియన్ టైమ్స్ ఉర్దూ వారపత్రిక సంపాదకుడు శ్రీ వరూకి అంద్రాబి(శంధూర్) లు వున్నారు.

పుట్టు అంధునికి కంటిచూపు

గరివిడి నేత్రచికిత్సా శిబిరంలో

విజయనగరం, జూన్ 7

శ్రీరంగనగర్ (గరివిడి) లైన్స్‌క్లబ్ వారిచే నిర్వహించబడిన నేత్రచికిత్సా శిబిరంలో పుట్టుకతో గ్రుడ్డివాడైన 18 ఏండ్ల బాలునికి కనుచూపు తెచ్చిన డాక్టర్ కోట్లే దంపతులు ప్రశంసనీయులు.

మే 14 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు [గరివిడి] లైన్స్‌క్లబ్ వారు నిర్వహించిన ఉచిత నేత్రచికిత్సా శిబిరంలో 2 200 మందికి వైద్యపరీక్ష చేశారు. అందులో 228 మందికి ఆపరేషన్లు చేశారు.

శ్రీకాకుళంజిల్లా సోంపేట, అరోగ్యపురం నకు చెందిన కంటి అనుభవజ్ఞి డాక్టర్ శ్రీ జాన్. ఎ. కోట్లే దంపతులు ఈ ఆపరేషన్లు జయప్రదంగా చేశారు.

వీరు దేశంలో ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో నేటికి సుమారు 1 లక్ష 35 వేలు ఆపరేషన్లు చేసినట్లు తెలిపారు.

రోగులకు కంటి అద్దాలు, బట్టలు, లోపపాత్రలు, ప్రయాణఖర్చులు నిర్వాహకులు ఇచ్చారు. దీనికి అయిన మొత్తం ఖర్చు 65 వేల రూపాయల్లోను సుమారు 26 వేల రూపాయలు ధన రూపంలోను వస్తు రూపంలోను ఫెలోఎల్లయిస్ యాజమాన్యం భరించింది. మిగిలిన ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు, వినాకములూ ఇచ్చిన వారంరోజులు శ్రమతత్వం కాముగా కార్యక్రమంలో పాల్గొన్నారని క్లబ్ కార్యదర్శి శ్రీ టి. కె. మేగజైన్ తన కార్యదర్శిరిపోర్టులో వెల్లడించారు.

సభకు శ్రీ వి. వి. రెడ్డి అధ్యక్షతవహించారు శ్రీ కె. రామకృష్ణశెట్టి (డి. ఐ జి) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ వస్త్ర నాథరావు వందన సమర్పణతో సభ ముగిసింది. (వి. వి.)

నక్సలైట్ల మృతి పై న్యాయ విచారణకు విజ్ఞప్తి

రాష్ట్ర సోషలిస్టు ఎడ్యుకేషన్ సొసైటి తీర్మానం

హైదరాబాదు జూన్ 7

అధికార దుర్వినియోగం, మితిమీరిన పోలీసుల ప్రవర్తన, సుష్వణల పేరుతో జరిపోయిన నక్సలైట్లపై ప్రభుత్వం ఎప్పుడు వున్నతాధికార న్యాయవిచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ సోషలిస్టు ఎడ్యుకేషన్ సొసైటి నేడిక్కడ డిమాండు చేసింది.

అదివారంనాడు జరిగిన సొసైటి కార్యవర్గ తీర్మానాలను శ్రీ పి. ఆర్. రెడ్డి వత్రికావిలేకరుల సమావేశంలో వెల్లడించారు. సంస్థ వ్యవస్థాపక సభ్యులు, కేంద్ర కార్మికశాఖ మాజీ మంత్రి శ్రీ కె. వి. రఘుమారెడ్డి కార్యవర్గ సమావేశానికి హాజరై నివేదిక నిచ్చినట్లు తెలిపారు.

పొరహక్కులను కాలరాచే పరిస్థితి యిక ముందు దేశంలో నంభవించకుండా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని కార్యవర్గం సూచించింది.

నిర్బంధింపబడిన నక్సలైట్లతోసహా రాజకీయ ఖైదీల నందరిని బేషరతుగా ప్రభుత్వం విడుదల చేయాలని సోషలిస్టు ఎడ్యుకేషన్ సొసైటి తీర్మానం చేసింది.

ధరల అదుపు, అత్యవసర సరుకుల నంపిణీకి, పంపిణీవ్యవస్థను పటిష్టపరచాలని, అధికార దుర్వినియోగం, అవినీతి నిర్మూలనలో ప్రజల తోడ్పాటును కొందరికైతే పిలిచినన్ని కార్యాలయాలలో కంప్లెయింట్ బాక్సెస్ పోస్టు బాక్సులమాదిరిగా ఏర్పాటు చెయ్యాలని సొసైటి సూచించింది.

కడప మున్సిపల్ కమిషనర్‌కు వీడ్కోలు

కడప, జూన్ 8

ప్రసిద్ధ కవి, కడప పురపాలక సంఘ చైర్మన్ అసిస్టెంట్ అండ్ కమిషనర్ శ్రీ వై. వి. రమణారెడ్డి తిరుపతికి బదిలీ అయిన సందర్భంగా ఇటీవల కడప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనమైన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయబడింది.

జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా రచయితల సంఘం, అభ్యుదయ రచయితల సంఘం పై సమావేశాన్ని సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ వి. సుబ్రహ్మణ్యంరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. వారి తొలివలుకల్లో శ్రీ రమణారెడ్డిగారి పరిపాలనా సామర్థ్యాన్ని, రచనాశక్తిని శ్లాఘించారు.

జిల్లా రచయితల సంఘం తరపున డా॥ మల్లెమాల వేణుగోపాలరెడ్డి, శ్రీ జాన పద్మి హనుమన్నాత్రి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం తరపున శ్రీ నల్లపాటి రామస్వనాయుడుగారు, జిల్లా గ్రంథాలయం తరపున శ్రీ వెంగా వెంకటస్వయ్యగార్లు. వారివారి సంస్థలలో శ్రీ రమణారెడ్డిగారికిగల పరిచయాన్ని, పరస్పర కార్యకలాపాలను, తోడ్పాటును, గురించి వివరిస్తూ వారి రచనా శక్తిని, సహృదయతనూ పోదా హరణంగా చూపుతూ ప్రసంగించారు.

పద్మశ్రీ డా॥ పుట్టపర్తి నారాయణాచార్యులు మాట్లాడుతూ శ్రీ రమణారెడ్డి విశ్వసంతోషియని, హాస్య ప్రియుడనీ, గొప్ప స్నేహశీలియనీ, స్నేహశీల కావ్య రచనకంటే గొప్పదని పేర్కొన్నారు.

సంస్కృతీ సంవర్ధక సదస్సు కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యులు, శ్రీ మధుసూదన శ్రీ పోలా వెంకటసుబ్బయ్య సమ ప్రసంగంలో శ్రీ రమణారెడ్డి సుగుణాలను పేర్కొంటూ వారిపై ప్రశంసా వర్షాలు కురిపించారు.

తర్వాత అనాథ శరణాలయం కమిటీ కార్యదర్శి, శ్రీ జె. సి. సుబ్బయ్య అనాథ శరణాలయానికి శ్రీ రమణారెడ్డి చేసిన సహాయాన్ని వివరిస్తూ, వందన సమర్పణ చేశారు. [వి. వి.]

నెల్లూరులో

నెల్లూరు, జూన్ 8

స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీ పి. వాగేశ్వరరావు గుంటూరుకు బదిలీ అయిన సందర్భంగా యిక్కడ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు,

సభలో నెల్లూరు వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు శ్రీ యన్. గోపాలకృష్ణయ్య, జిల్లా కలెక్టర్ శ్రీ పి. అర్జునరావు, జిల్లా ప్రజా సంబంధాల అధికారి శ్రీ యం. చంద్రశేఖరయ్యలు మాట్లాడుతూ శ్రీ రావు చేసిన సేవలను ప్రశంసించారు

ఇంకా శ్రీయుతులు పి. విశ్వనాథం, టి. రాజగోపాలరెడ్డి, కె వి. రమణయ్య, పి. గోపాల కృష్ణారావు తదితరులు మాట్లాడారు.

శ్రీ పి. యల్. సంజీవరెడ్డికి కడపలో వీడ్కోలు సభ

కడప, జూన్ 8

ఈనెల 1వ తేదీన కడపజిల్లా పరిషత్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీ పి. యల్. సంజీవరెడ్డి వీడ్కోలు సభ జరిగింది. కడప అయస్కు క్లబ్ — కడపజిల్లా రచయితల సంఘం, అభ్యుదయ రచయితల సంఘం సంస్కృతీ సంవర్ధక సమితి — జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థల ఆధ్వర్యాన వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది. (సభకు శ్రీ మల్లెమాల వేణుగోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

కడపలోని వలసస్థులకు చెందిన వారు శ్రీ సంజీవరెడ్డికి వీడ్కోలు చెప్పుతూ కొత్తగా వచ్చిన శ్రీ ఎ. ఎస్. తివారి (కలెక్టర్)కి స్వాగతం పలుకుతూ మాట్లాడారు.

డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు, వేణుగోపాలరెడ్డి, హనుమన్నాత్రి పాలా వెంకటసుబ్బయ్య తదితరులు శ్రీ సంజీవరెడ్డి సేవలను కొనియాడారు. శ్రీ డి. నరసారెడ్డి వందన సమర్పణ చేశారు.

అనంతరం శ్రీ సంజీవరెడ్డి తనకుజరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలిపారు.

కదిరి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం

కదిరి జూన్ 7

కదిరితాలూకా కమ్యూనిస్టుపార్టీల సభ్యుల సానుభూతిపరులసమావేశం ఇటీవల తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ సి. ఎం. హోరున్ ఇంటివద్ద జరిగింది.

దేశంలోమారినంగానాటికీయనాశావరణంలో వస్తున్న మార్పులు, శ్రామికప్రజలపార్టీగా కమ్యూనిస్టు పార్టీ నిర్వహించవలసిన పాత్ర దరల పెరుగుదల అందుకు గైగొనవలసిన చర్యలు తదితర విషయాలపై తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆర్. ఇస్మాయిల్ బాస్ వివరించారు.

కదిరి సమీపంలో గుంజేవల్లి వద్ద 5,6 వందల ఎకరాల బంజరు భూమి వుంది భూమిలేని పేద హరిజన, గిరిజన రైతులకు పంపిణీ చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఇండ్ల స్థలాలు కేటాయించాలని కూడా కోరింది.

ఈ నెల 5 న విజయవాడలో యువజన విద్యార్థుల ప్రదర్శనానంతరం జరిగిన సభలో ప్రసంగిస్తున్న జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు

హైదరాబాద్‌లో ఖాదీ,గ్రామీణపరిశ్రమల ఎంపోరియం ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్, జూన్ 7

హైదరాబాద్‌లో ఖాదీ గ్రామీణ పరిశ్రమల ఎంపోరియంను రు. 22 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయాలని ఖాదీ గ్రామీణ పరిశ్రమలబోర్డు నిర్ణయించింది.

ఢిల్లీ, బొంబాయి, మద్రాసువంటి ఇతర నగరాలలోవున్న ఎంపోరియంల మాదిరిగానే దీన్ని ఏర్పాటు చేస్తారు.

బోర్డు అధ్యక్షులు శ్రీ వి. శ్రీరాములు పేడిక్కడ వత్రికా విలేకరులకు పై విషయాన్ని తెలియజేస్తూ బోర్డు కార్యకలాపాలను ప్రచారం చేయటానికికేకాక, దేశవ్యాపితంగాగల గ్రామీణ పరిశ్రమలకు అవసరమగు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలన్నది ఎంపోరియం ఏర్పాటు చేయటానికి గల ప్రధాన లక్ష్యమని అన్నారు. ఖాదీ వస్త్రాలను చిల్లరగా, బోర్డుగా అమ్మడంకూడా ఎంపోరియం ఏర్పాటు ఉద్దేశ్యమని అంగీకరించారు.

ఎంపోరియం ఏర్పాటు విషయంలో బోర్డు ప్రతిపాదనకు ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ అనుమతి లభించిందని, బోర్డుకు రు. 10 లక్షలు మంజూరు చేయటానికి అంగీకరించిందని అన్నారు.

ఈ సంవత్సరం అక్టోబరు 2 వ తేదీలోగా ఎంపోరియంను పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

1977-78 సంవత్సరానికి ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ రు. 96 లక్షలు మంజూరు చేసిందని బోర్డు అర్థిక పరిస్థితిని వివరిస్తూ ఆయన తెలిపారు.

గ్రామీణ పరిశ్రమల వాటికలను ఏర్పాటు చేయాలని కూడా భావిస్తున్నట్లు తెలిపారు.

బ్లాక్ మార్కెట్‌దారులకే తరిగి పంచదార కోటా!

అనకాపల్లి, జూన్ 7

అనకాపల్లి తాలూకా తుంపాల గ్రామంలో పంచదార బ్లాకు మార్కెటు చేసినట్లు అరోపణ రుజువైన ఒక ప్యాపారికే అధికారులు తిరిగి పంచదార కోటా యిచ్చిన సంఘటన తెలియవచ్చింది.

తుంపాల గ్రామంలో పంచదార కోటా దారు శ్రీ పీలాఅప్పలనాయుడు చాలాకాలం పంచదారకోటాలో కొంతభాగంబొంగామార్కెట్టులో అమ్ముతుండగా,అధ్యక్షులు యిటీవల పరిశీలనకొచ్చి అనకాపల్లి తహశీల్దారుకు, సప్లయ్ ఇన్‌స్పెక్టరుకు నివేదించారు.

ఆ పైన జిల్లా రెవిన్యూ అధికారి ఈ సరుకు స్వాధీన పర్చుకొని విచారణ జరిపి, అతను దొంగరవాణా చేయటం నిజమేనని అంగీకరించినా, బ్యాంకింకీకు దైపంచన ప్రాసిక్యూషన్ చేయకుండా వదిలివేసినట్లు ఆర్థరిస్తు, ఆ సరుకు మాత్రం ప్రభుత్వం స్వాధీన పర్చుకున్నట్లు నిర్ణయించారు.

అయితే అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. [వి వి.]

అఖిలభారత స్వర్ణకారసంఘ జాతీయ మహాసభలు

పెనుగొండ, జూన్ 8

ఈనెల 22 నుండి 25వరకూ రాజస్థాన్ లోని జైపూర్‌లో అఖిల భారత స్వర్ణకార సంఘం6వ జాతీయమహాసభలు జరుగుతాయి,

* తెలుగు సాహిత్యాన్ని సంపద్వంతం చేసిన మక్సిమ్‌గోర్కీ రచనలు
* బాల బాలికలకోసం రంగు రంగుల పుస్తకాల హరివిల్లు

ఉత్తమ సోవియట్ బాలసాహిత్యం

పుస్తక ప్రపంచంలో విహరించండి !
సాహితీ లోకాన్ని సందర్శించండి !!

మక్సిమ్ గోర్కీ రచనలు

అమ్మ	5.00
నా బాల్యం	5.50
నా బాల్యసేవ	5.20
నా విశ్వ విద్యాలయాలు	1.70

పిల్లలకు ప్రత్యేకం

చంద్రుని కూతురూ—సూర్యుని కొడుకు	1.00
కుక్క-దొరా—పిల్లి దొరా—పిల్లి దొరసాని	1.00
మంచినడత—రెండు పిల్లి కూనలు	1.00
నీళ్ళకు పోయిన ఎలుక	0.60
పిల్ల చేపలు	0.80
పుంజబాబు	0.75
పాటలుపాడే తోడేలు	1.00
సింహం—చిన్నకుక్క	0.70
సర్కస్	0.65
తెల్ల జింక	0.90
వర్షంలో నక్షత్రాలు	2.00
ఏనుగు	1.00
యెర్రగుట్ట	1.20
ఏదిమంచి—ఏదిచెడు	1.00
ఏడురంగుల పువ్వు	1.20
యూసికీ—ఏడుగురు మిత్రులు	1.50

విజ్ఞాన గ్రంథాలు

విశ్వజీవితంలో భౌతికశాస్త్రం 1 వ భాగం	5.00
" " 2 "	6.00

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
చంద్రంబిల్డింగ్స్ : : విజయవాడ-520004

విశాలాంధ్ర బుక్‌హౌస్
విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్టణం, అనంతపురం, తిరుపతి, వరంగల్లు.

మరింత గందరగోళ పరచిన త్రిపుర గవర్నర్ ఉత్తర్వు

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ యన్. చక్రవర్తి వ్యాఖ్య

అగర్తలా, జూన్ 7

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సమ్మెపై త్రిపురలో గవర్నర్ ఉత్తర్వు, మంత్రి మండలి నిర్ణయం మధ్య తీవ్ర విభేదాలు వున్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నుండి వత్తిళులు అధికం గావడంతో జనతా (ఇటీవలి వరకు ప్రజాస్వామ్యకాంగ్రెసు), మార్క్సిస్టు పార్టీ మిశ్రమ మంత్రివర్గం ఇంతకుముందు కాంగ్రెసు ప్రభుత్వం, వారిపై తీసుకున్న అనేక శిక్షవరమయిన చర్యలను ఉపసంహరిస్తూ కొన్ని నిర్దిష్ట చర్యలు యిటీవల ప్రకటించింది.

కొన్ని ప్రధాన సమస్యలపైన ప్రత్యేకించి రాజ్యాంగంలోని 311 అధికరణ క్రింద ఉద్యోగాలు కోల్పోయిన వారిని తిరిగి చేర్చుకునే విషయంపై గవర్నర్ పేరుతో విడుదల చేసిన ఉత్తర్వులో కొన్ని వరిష్కార చర్యలు ఉన్నప్పటికీ ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చనందున వారు ఆందోళనను తీవ్రతరం చేశారు.

ఉద్యోగుల యిబ్బందులను పంబంధించి మంత్రివర్గం నిర్ణయించిన దానికి పాక్షికమైంది మాత్రమేనని వారు ఆందోళనను ముమ్మరం చేశారు.

"మరింత గందరగోళం మాత్రమే జరగేస్తున్న గవర్నర్ ఉత్తర్వు గాని కలుగుల వ్యాఖ్యానదడానికి ఎంతో తక్కువ బాధ్యత వహించబడని అర్థిక మంత్రి నృపేన్ చక్రవర్తి [హార్క్సిస్టు] ఉద్యోగుల సమస్యల కమిటీ ప్రతినిధివర్గానికి తెలిపినట్లు తెలుస్తున్నది.

ఈ వ్యా

పన్ను చెల్లింపుదార్లు
ఆదాయం, సంపదల రిటర్నులు సంవత్సరముందు

మీ అంచనా ప్రకారం

ఆదాయం పన్ను, సంపదపన్ను చెల్లించటం చట్టరీత్యా అవసరం.
అంచనా ప్రకారం పన్ను లెక్కగట్టడమెలాగ ?

- సరయిన ఫారమ్‌లో రిటర్నులు పూర్తిచేయండి.
- రిటర్నులో చూపినట్లు మొత్తం రాబడి/నికరమైన ఆస్తిమీద నిర్ణీత రేటు (ట్లు) ప్రకారం పన్ను లెక్కగట్టండి.
- ఈ లెక్కగట్టిన పన్నునుంచి, ఇదివరకే చెల్లించినపన్ను మినహాయించుకోండి. అంటే—

— ఆదాయం పన్ను : మూలంలోనే రాబట్టుకున్న పన్ను లేదా చెల్లించిన అడ్వాన్సు పన్ను.

— సంపద పన్ను : ఇదివరకే చెల్లించిన పన్ను.

- ఇపుడు యింకా మిగిలిన మొత్తం మీ అంచానా ప్రకారం చెల్లించవలసిన పన్ను అవుతుంది.

పన్ను ఎక్కడ, ఏ విధంగా చెల్లించాలి :

ఆదాయంపన్ను విషయంలో ఐ టి ఎస్. ఎస్. 166 లేదా ఐ. టి. ఎస్. ఎస్. 166 ఎ. సంపదపన్ను విషయంలో డబ్ల్యు. టి. ఎస్. ఎస్. 18 రూలన్ ప్రకారంలో తగిన వాటిని పూర్తి చేసి, ప్రత్యక్షపన్నులు స్వీకరించే అధికారంగల స్టేట్‌బ్యాంక్/జాతీయం చేసిన బ్యాంక్ ఏ శాఖలోగాని లేదా రిజర్వుబ్యాంక్ ఏకార్యాలయంలోగానీ పన్నుజమకట్టాలి.

చెల్లించినట్లు ఆధారం .

రూలన్ మూడవ నిబంధన మీద పన్ను జమకట్టించుకునే కార్యాలయానికి సొమ్ము అందినట్లు గుర్తుచేయించుకొని, దానిని మీ రాబడి/సంపద రిటర్నుకు జతపరచాలి.

గమనిక :

మీ అంచనా ప్రకారం పూర్తిమొత్తాన్ని చెల్లింపకపోతే, చెల్లింపని పన్నుమీద ప్రతి నెల 2% జరిమానా పడవచ్చు.

గుర్తుంచుకోండి :

మీ రాబడి/సంపద రిటర్నులు జూన్ 30 లోగా లేదా మీవ్యాపార లావాదేవీలు, వృత్తిగా ఖాతా సంవత్సరం ముగిసిన 4 నెలలలోగా — ఏది అవధిదయితే ఆ గడువుకు పంపుకోవాలి.

సరయిన పూరి రాబడి సంపదను ప్రకటించండి, పన్నులు సకాలంలో చెల్లించండి. దేశ నిర్మాణానికి సాధన సంపత్తులను సమీకరణలో తోడ్పడండి.

జారీ చేసినవారు :
డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్,
(పబ్లిసిటీ అండ్ పబ్లిక్ రిలేషన్స్)
ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్,
న్యూఢిల్లీ.

DAVP-77/78

శ్రీ సి. రామలింగారెడ్డి కాలేజి, ఏలూరు

ఈ కాలేజీ ఇంటర్మీడియెట్ కోర్సులు 23-6-1977 న, డిగ్రీ కోర్సులు 29-6-1977 న, ఎం. కామ్ కోర్సులు 11-7-1977 న పునః ప్రారంభింపబడుతున్నది.

కాలేజీ 1) ఎం. కామ్ 2) బికామ్ బి. ఎస్సి., బి. ఎ. స్కూల్‌ఫైనల్, 3) ఇంటర్మీడియెట్. 4) బికామ్; బి. ఎ లలో ఈవెనింగ్ కోర్సులు బోధిస్తుంది.

బి. ఎస్ సి, బి.ఎ లు కూడా ప్రారంభింపబడవచ్చు, బి. ఎడ్. కోర్సు ప్రభుత్వం ఆమోదానికి లోబడి ప్రారంభమైంది.

ఇంటర్మీడియెట్‌లో నెల్స్ పబ్లిక్షన్లు ఇంగ్లీషులో బోధింపబడును. హాస్టలు సౌకర్యాలు కలవు. వెనుకబడివున్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ యివ్వబడును. గేమ్స్. స్పోర్టులకు అపూర్వ సౌకర్యాలు. ఎన్. ఎస్., ఎన్. సి. సి. వగైరాలు కూడా కలవు.

దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టస్‌ను రు. 1 - కొక్కం లేదా ఎం.ఓ. ద్వారా చెల్లించి కాలేజి ఆఫీసు నుండి పొందవచ్చును. అభ్యర్థులు ఎం. ఓ. రశీదును తమ అభ్యర్థనకు జతపరచవలెను. ఒక కోర్సునుంచి లేదా ఒక గ్రూపునుంచి అడ్మిషన్ కోరేటట్లయితే అభ్యర్థులు వేర్వేరు దరఖాస్తు ఫారాలను పంపాలి. స్వంత చిరునామా వ్రాసిన కవరు (9"x4") 40 పైసల పోస్టేజి స్టాంపు అంటించినది పంపి దరఖాస్తుఫారం పొందవచ్చును. దరఖాస్తు ఫారాలు మార్కుల స్టేటుమెంటు ట్రూ కాపీలు, ప్రిన్సిపాలకు ఫీజులు ప్రకటించిన 15 రోజులలోగా చేరాలి.

వి. వి. కృష్ణయ్య,
ప్రిన్సిపాల్.

31-5-1977

కావలెను

తెలుగు. కన్నడ ప్రాంతాలలో ప్రతిష్ఠాత్మక మేనేజర్లు, అకౌంటెంట్లు. షోరూం ఎంట్రీలు కావలెను. జీతం మొదలగునవి కలవు. స్వంత చిరునామా కలిగిన కవరులో దరఖాస్తు చేయండి. బాక్స్ నెం 1002 C/O ఏజీ లాండ్రి, విజయవాడ-4

నిర్మాత శ్రేయోభిలాషులకు విజ్ఞప్తి

జూన్ 10 విడుదల!
ఉదయం ఆటతో...
* తేదీ మార్పును గమనించండి!

ధర్మేంద్ర
జితేంద్ర
జీనత్ అమన్
నిరూపా రాయ్
పాలన్

ధర్మం కోసం
కలర్

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
దర్శకత్వం: మనోజ్ కుమార్
నిర్మాత: మనోహన్ దేశాయి

3 వ వారం

మహేష్ ఎంటర్‌ప్రైజెస్,

ప్రేమించి పెళ్ళిచేసుకో

దర్శకత్వం: కె. హేమాంబరధరరావు
నిర్మాత: కె. మహేంద్ర
* జగపతి బిలిజ్



సైజాగ్-శ్రీకాకుళం: సోమనాథ్ సైజాం: విజయలక్ష్మి
ఏరియా: ద్వారక చిత్తూరు: విజయనిర్మల

రేపే విడుదల!

ఈ దిగువ కేంద్రములలో మ్యాటిన్లతో

విజయవాడ — శ్రీ మారుతి
రాజమండ్రి — అపూర
కాకినాడ — లీలామహల్

బిజీస్టార్ ప్రభ
నరసింహరాజు
నటించిన సంచలన
నవదినోత్సవ
రంగుల చిత్రం!

నవశక్తి ప్రొడక్షన్స్
నీడ లేని ఆడది
నిర్మాత: గంగాధరరావు దర్శకత్వం: BV ప్రసాద్
సెన్సారు, కృష్ణా, పెద్దపురం, తూర్పు: మాధురి పిక్చర్స్ PHONE: 76493
పైజాగ్, శ్రీకాకుళం: శ్రీపద్మా పిక్చర్స్

విశాఖపట్నం పోర్టు ట్రస్ట్

టెండరు నోటీసు

"వడమర క్వారీ - 5 బెర్త్‌కు 20 టన్నుల వేలిడి మార్చుటకు" (ఎస్టిమేషన్ మొత్తం రు. 30,960/-) పనికి నీలు వేసిన కాంట్రాక్టర్లనుండి 14-6-77 సాయంత్రం 3 గంటల వరకు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజు సాయం త్రం 3-00 గంటల తరువాత తెరువబడును. టెండర్లు 13-6-77 న ఆఫీసు పనిచేయు వేళలలో జారీ చేయబడును. పై తేదీ తరువాతవచ్చిన టెండర్లు అంగీకరింపబడవు. టెండరుదారులు గతంలో వారు ఇలాంటి పనులనెనిర్వహించినట్లు ధృవపరచు పత్రములను ప్రస్తుత పాల్వెన్సి సర్టిఫికేటు. ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటు సంస్థ అయినట్లయితే పార్టనర్‌షిప్ డీడ్ దాఖలుచేసి టెండరు ఫారం పొందవచ్చును.

అభిలాషగల టెండరుదారు టెండరు డాక్యుమెంట్లు పొందుటకు రు 50/- (ఏబది రూపాయలు) ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ విశాఖపట్నం పోర్టు ట్రస్టు (అల్లాట్‌మెంట్ : 385, వారికి చెల్లించి రశీదును దరఖాస్తుకు జతపరచి పంపి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు, విశాఖపట్నం వారికి పంపి పొందవచ్చును. డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పొందగోరువారు అదనంగా పోస్టేజి చార్జీల క్రింద రు. 10/- చెల్లించాలి టెండరు డాక్యుమెంట్లు అరీదు. పోస్టేజి చార్జీలు ఎట్టి పరిస్థితిలోనూ తిరిగి ఇవ్వబడదు.

పై దానితో సంబంధం లేకుండా ఏ పార్టీకైనా టెండరు పేపర్లు జారీ చేయకుండా నిలిపివేయు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారికి కలదు.

— ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

మంగళగిరి వైద్యోద్యోగులచే కోర్కెల దినం

మంగళగిరి, జూన్ 6 చెల్లించాలని, అధిక ధరలు తగ్గించాలని, 8½ శాతం బోనస్ వెంటనే ప్రకటించాలని నినాదాలిచ్చారు.

ఎ. ఎ. టి. యు. సి. ఆధ్వర్యంలో గుంటూరుజిల్లా మంగళగిరి టి. బి. హాస్పిటల్ ఉద్యోగులు మే 30 ఉదయం 7-30 గంటలకు హాస్పిటల్లో ప్రదర్శన జరిపారు.

అనారోగ్యంతో వున్న సమస్యలను పరిష్కరించాలని, సి. డి. యస్. పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలను వివరించారు.

తర్వాత జరిగిన సమావేశంలో ఆంధ్ర యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. శివరామకృష్ణ ప్రదర్శనలనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వివరించారు.



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రచురణ [illegible] ఎడిటర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ ఏ. రామనాథం, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004. R. No. 3118/57.